మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
బుధవారం
21-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 166
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, బుధవారం, తిథి : తదియ మ.03.10 వరకు, నక్షత్రం: పుష్యమి, తె : 01.21 వరకు, వర్జ్యం: మ.03.43-05.31 వరకు, దుర్ముహూర్తం: మ.11.51-12.43 వరకు, రాహుకాలం: మ.12.17-01.55 వరకు

యోగా ద్వారా క్రమశిక్షణ, సహనం

యూఎన్ సెక్రటరీ జనరల్

న్యూయార్క్: నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ సందేశం ఇచ్చారు. ఐక్యమత్య స్ఫూర్తితో.. ఉత్తమ భవిష్యత్తు కోసం.. సామరస్యపూర్వకమైన ప్రపంచం కోసం, ఈ గ్రహం కోసం, మన కోసం యోగాను స్వీకరించాలని కోరుతున్నట్లు ఆంటోనియో గుటెర్రస్ తన సందేశంలో తెలిపారు. యోగా అన్నింటినీ కలుపుతుందని, శారీరాన్ని, మెదడును.. మానవత్వాన్ని, ప్రకృతిని కలుపుతుందన్నారు. ప్రమాదకరమైన, విభజనపూరితమైన ప్రపంచంలో.. ప్రాచీన విధాన పద్ధతులతో లాభం జరుగుతుందన్నారు. యోగా వత్తిడిని తగ్గిస్తుందని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. క్రమశిక్షణ, సహనాన్ని పెంచుతుందన్నారు.

ప్రపంచానికి లీడర్లుగా మన పిల్లలుండాలి

మాణిక్యాలన్నీ మట్టిలోనే పుడతాయి.. అరక దున్నినప్పుడే వజ్రాలు బయటకు వస్తాయని గుర్తు పెట్టుకోండి

విద్యావ్యవస్థలో మార్పులు చేసే దిశగా యత్నం

ఇంటర్నేషనల్ స్టాండర్స్ కోసం కృషి

పిల్లలంతా విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్ష

పేదరికంతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కారాదు

నాడు-నేడుతో మారిన స్కూళ్ల స్వరూపం

స్కూళ్లు తెరిచే సరికి జగనన్న విద్యాకానుక అందచేత

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు అందచేత

ఆణముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్

విజయవాడ, జూన్ 20 (మనం న్యూస్): అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యావ్యవస్థలో మార్పులు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం జగన్ అన్నారు. విద్యారంగం పురోభివృద్ధికి నిధులు అనేకం వెచ్చిస్తున్నా మని చెప్పారు. విజయవాడలో జరిగిన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన టెన్త్, ఇంటర్‌లో టాపర్స్‌ను సన్మానించారు. మట్టి నుంచి పెరిగిన ఈ మొక్కలు మహా వృక్షాలై, ప్రపంచానికే అభివృద్ధి ఫలాలు అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. అందర్నీ చూస్తుంటే గవర్నమెంట్ బడి, గవర్నమెంట్ కాలేజీలను మరింత గొప్పగా మార్చాలనే కోరిక పెరుగుతోందన్నారు. పేద పిల్లలు ఏ ఒక్కరూ కూడా పేదరికం వల్ల చదువులకు దూరం కాకూడదని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించిందని తెలిపారు. మీరు వెళ్లే గవర్నమెంట్ బడి ..మిగతా 2లో

అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ

నేడు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా వేడుకలు 2

ఇండో-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ పర్యటన : ప్రధాని

వడగాలుల తీవ్రతపై కేంద్రం అప్రమత్తం..

వడదెబ్బ నుంచి ప్రజలను రక్షించేందుకు అన్ని చర్యలు

ఐఎండీకి చెందిన ఐదుగురు అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం 2

కేంద్రమంత్రి మాండవీయ

శ్రీవాణి ట్రస్ట్ నిధులు దుర్వినియోగం కాలేదు

టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

శ్రీవాణి ట్రస్ట్ విరాళాలపై నిందారోపణలు

ఆడిటర్లతో సమీక్షించుకోవచ్చన్న ఇవో

నేడు శ్వేతపత్రం విడుదల చేయనున్న టిటిడి

తిరుమల, జూన్ 20 (మనం న్యూస్): శ్రీవాణి ట్రస్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ వస్తున్న వార్తలపై టీటీడీ ధర్మకర్తల మండలి స్పందించింది. నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయించింది. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం జరిగింది. సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆలయాలు నిర్మించడం కోసం శ్రీవాణి ట్రస్టు ప్రారంభించామన్న వైవీ సుబ్బారెడ్డి.. ఈ నిధులతో రాష్ట్రంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో 2445 ఆలయాలు నిర్మించామని వెల్లడించారు. 'దేశవ్యాప్తంగా ఆలయాలు నిర్మించడం కోసం 2019లో టీటీడీ ..మిగతా 2లో

కాపు నేతల మధ్య రాజకీయ యుద్ధం

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను నిరిసిస్తూ ముద్రగడ లేఖ

ముద్రగడ లేఖపై మండిపడ్డ బుద్దా వెంకన్న

ముద్రగడ జగన్‌కు లొంగాడని అంటూ జనసైనికుల ఆగ్రహం

కాకినాడ, జూన్ 20 (మనం న్యూస్): కాపు నేతల మధ్య యుద్ధం మొదలయ్యింది. పరస్పరం మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తామని తరచూ అంటున్నారని.. అటువంటప్పుడు జనసేన పార్టీకి మద్దత్తు ఇవ్వాలని.. తనను ముఖ్యమంత్రిని చేయాలని ఎలా అడుగుతున్నారని ముద్రగడ ప్రశ్నించారు. 175 స్థానాలకు పోటీ చేసినప్పుడు ముఖ్యమంత్రిని చేయాలి అనే పదం వాడాలన్నారు. కలసి పోటీ చేసేటప్పుడు మీకు మీరే ముఖ్యమంత్రి అనుకోవ డం హాస్యాస్పదమన్నారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి దొంగ అయినప్పుడు రెండు దఫాలు ..మిగతా 2లో

మణిపూర్ హింసపై మౌనమేల?

కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం విభజించి పాలించే రాజకీయాలు మణిపూర్‌లో హింసను అరికట్టడంలో విఫలమయ్యాయి 2

మోడీకి కాంగ్రెస్ సహా 10 విపక్ష పార్టీల లేఖ..

పేదలపై పన్ను భారం

పేదవారిని హింసించి జగన్ ఆనందపడుతాడు

కరెంట్, గ్యాస్ ధరలు పెంచేశారు

అధికారంలోకి రాగానే పన్నుల భారం తగ్గిస్తాం

వైసీపీ వచ్చాక రూ.28,147 కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు 2

ఆవేదన వ్యక్తం చేసిన టీడీపీ నేత నారా లోకేష్

మతాన్ని చూడను.. మనిషి కష్టాన్ని మాత్రమే చూస్తా

ముస్లింల హక్కులకు భంగం వాటిల్లకుండా జనసేన చూసుకుంటుంది 2

కాకినాడలో జరిగిన ముస్లిం ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

విద్యార్థులే రేపటి భవిష్యత్తుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయవాడ, జూన్ 20 (మనం న్యూస్): విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఏర్పాటు చేశామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మన విద్యార్థి ఏ రాష్ట్రానికి వెళ్లినా పోటీతత్వంలో నిలబడతారు. విద్యార్థులే రేపటి భవిష్యత్తుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం అని చెప్పారు. విజయవాడలో ..మిగతా 2లో

నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్

తెలుగు రాష్ట్రాలకు చల్లని కబురు

మెల్లగా విస్తరిస్తున్న రుతు పవనాలు

అక్కడక్కడ భారీవర్షాలు, మిగిలినచోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం

వాతావరణ శాఖ వెల్లడి

విశాఖపట్టణం/హైదరాబాద్, జూన్ 20 (మనం న్యూస్): ఉభయ తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ ..మిగతా 2లో



ప్రపంచానికి లీడర్లుగా మన పిల్లలుండాలి

(మొదటిపేజీ తరువాయి)

నాడునేడు ద్వారా రూపురేఖలు మారుతున్నాయి. మిడ్ డే మీల్ కూడా జగనన్న గోరుముద్దగా మార్పులతో అందిస్తున్నాం. బడులు తెరిచే సమయానికి జగనన్న విద్యా కానుక అందిస్తున్నాం. గవర్నమెంట్ బడి నాలుగేళ్లలోనే ఇంగ్లిష్‌కు మీడియం మారింది. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్ అందుబాటులోకి వచ్చింది. పాఠ్యపుస్తకాలన్నీ సిలబస్ మారాయి. బైలింగ్యువల్ టెక్స్ట్ బుక్స్ తెచ్చాం. బైజూస్ కంటెంట్ గవర్నమెంట్ బడుల్లో అందుబాటులోకి తెచ్చాం. మనం చదువుకుంటున్న బడుల్లో సదుపాయాలు అన్నీ మారిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో క్లాస్ టీచర్లే సరిగ్గా ఉంటారా ఉండరా అనే పరిస్థితుల నుంచి స్టబెక్ట్ టీచర్లు అందుబాటులో ఉంచే దిశగా అడుగులు పడుతున్నాయి. క్లాస్‌లలో డిజిటల్ బోధన కోసం ఆరో తరగతి నుంచి ప్రతి పిల్లాడికీ ఐఎఫ్పీ ప్యానెల్స్ బిగించి డిజిటల్ బోధన చేయిస్తున్నాం. 8వ తరగతి పిల్లలకు కంటెంట్ లోడెడ్ ట్యాబ్‌లను ఇస్తూ ప్రోత్సహిస్తున్నాం. మన పేదింటి పిల్లలందరూ అంతర్జాతీయంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం నుంచి మూడో తరగతి నుంచి టోఫెల్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేస్తున్నాం. అంతర్జాతీయ సర్టిఫికెట్ ఇచ్చే గొప్ప అడుగు పడుతోంది. పిల్లలు వినడం, మాట్లాడటం రెండింటిలో కూడా ఇంగ్లిష్‌లో ఇక అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే పరిస్థితి తీసుకొచ్చే కార్యక్రమం మన గవర్నమెంట్ బడుల్లో జరుగుతోంది. ఇలాంటి మార్పులు గవర్నమెంట్ బడుల్లో రాగలుగుతాయా? ఇది సాధ్యమయ్యే పనేనా అనే పరిస్థితి నుంచి.. ఇవన్నీ మన గవర్నమెంట్ బడులే.. ప్రైవేట్ బడులకు గవర్నమెంట్ బడులతో పోటీ పడక తప్పదు అనే పరిస్థితి తీసుకొచ్చాం. ప్రతి ఒక్కరూ కనీసం డిగ్రీతో బయటకు రావాలి. ఈ క్రమంలో ఏ పిల్లాడు గానీ, తల్లిదండ్రులు గానీ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదు. డిగ్రీ సర్టిఫికెట్ చేతిలో ఉండాలని అనే తాపత్రయంతో విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, ఇటువంటి వన్నింటికీ మొత్తం ఫీజులన్నీ ప్రభుత్వమే భరిస్తోంది. విదేశాల్లో కూడా టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీల్లో 350 కాలేజీల్లో ప్రతి పిల్లాడికీ సీటు తెచ్చుకోండి.. మీకు మీ జగన్ ప్రభుత్వం అండగా ఉంటుంది. కోటీ 25 లక్షలైనా కూడా మీరు భయపడాల్సిన పని లేదు. రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా ఎక్కడా జరగని విధంగా బడులను ప్రోత్సహిస్తూ అమ్మ ఒడి అనే గొప్ప కార్యక్రమం తీసుకొచ్చాం. మన పిల్లలందరూ కూడా ప్రతి రంగంలోనూ ఎదగాలి. ఎదగడం కూడా కాదు.. ఎగరాలి. ప్రపంచంలో వస్తున్న ఇన్వెన్షన్స్, ఇన్నోవేషన్స్.. వీటిని అనుసరించేవారుగా మన వాళ్లు ఉండకూడదు. వీటిలో ప్రతి రంగంలోనూ ప్రపంచానికి లీడర్లుగా మన పిల్లలు ఉండాలనే తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్నాం. ఇది జరగాలంటే క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ రావాలి. అందుకే ఈ నాలుగు సంవత్సరాల్లో మన ప్రభుత్వం పెట్టిన శ్రద్ధ దేశంలో ఎవరూ పెట్టి ఉండరని అన్నారు. రాబోయే రోజుల్లో మన గవర్నమెంట్ బడుల్లో ఐబీ సిలబస్ కూడా తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతుంది. రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ పరీక్షల మాదిరిగానే మన పరీక్ష పత్రాలు కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. గవర్నమెంట్ బడుల్లో చదువుకుంటున్న పేద వర్గాలు రేప్పొద్దున ప్రపంచాన్ని ఏలే పరిస్థితి కూడా త్వరలోనే వస్తుంది. మనం చూస్తాం. లీడర్ షిప్ క్వాలిటీస్ పెంచే విధంగా మన చదువులు ఉన్నాయి. టెన్త్, ఇంటర్, ఇంజనీరింగ్, మెడిసిన్ లేదా ఏదో ఒక డిగ్రీ తెచ్చుకోవడమే కాకుండా చదువులు వేగంగా మారుతున్నాయి. ప్రపంచాన్ని శాసించబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్సెస్, మెషీన్ లెర్నింగ్, ఛాట్ జీపీటీ యుగంలో ఉన్న పిల్లలందరూ కూడా ఎంతగా ఎదగాలి అన్నది ఆలోచించాలి. ఆ స్థాయిలో ఎడ్యుకేషన్ రంగం మారబోతోంది. మార్పు చేస్తాం. ఈ మార్పును ప్రతి పేద వాడికి తీసుకురావాలన్నారు. టాప్ ర్యాంకులు తెచ్చుకున్నమీరే కాదు.. మీతోపాటు ఏ ర్యాంకూ తెచ్చుకోలేని వాళ్లు కూడా ఈక్వలీ ఇంపార్టెంట్. సంకల్పం గట్టిదైతే రిజల్ట్ ఆటోమేటిగ్గా వస్తుందని గుర్తు పెట్టుకోవాలి. మాణిక్యాలన్నీ మట్టిలోనే దొరుకుతాయి. అరక దున్నినప్పుడు వజ్రాలు బయటికి వస్తాయని జ్ఞాపకంలో ఉంచుకోవాలి. గవర్నమెంట్ బడుల్లో కార్పొరేట్ కాలేజీలకు మించి సదుపాయాలు అందిస్తామని తెలియజేస్తున్నా. గవర్నమెంట్

బడికి జీవం పోస్తూ ఆణిముత్యాలను సత్కరించే కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. ' చెప్పుకొచ్చారు. జగనన్న ఆణిముత్యాల పేరుతో చేసే సత్కారాలు వారం రోజుల పాటు కొనసాగాయి. పదో తరగతిలో టాప్ మార్క్‌లు వచ్చిన వారికి లక్ష, రెండో స్థానంలో ఉన్న వారికి రూ.75 వేలు, మూడో స్థానంలో ఉన్న వారికి రూ.50 వేలు ప్రభుత్వం ఇస్తోంది. పాఠశాల స్థాయిలో కూడా 20,299 మందికి నగదు పురస్కారం ఇచ్చారు. టాపర్‌లకు రూ.3,000, రెండో స్థానంలో ఉంటే రూ.2,000, మూడో స్థానంలో ఉంటే రూ.1,000 ఇచ్చారు. నియోజకవర్గ స్థాయిలో కూడా 681 మంది టాపర్లకు నగదు బహుమతులు ఇచ్చారు. టాప్ ర్యాంకర్లకు రూ.15,000, రెండో స్థానంలో ఉన్న వారికి రూ.10,000, మూడో స్థానంలో ఉన్న వారికి రూ.5,000 అందించారు. జిల్లా స్థాయిలో 609 మందిని ఎంపిక చేసి వారి మూడ కేటగిరీలుగా విభజిస్తారు. జిల్లా టాపర్లకు రూ.50,000, రెండో స్థానంలో ఉంటే రూ.30,000, మూడో స్థానంలో రూ.15,000 ఇస్తారు. ఇంటర్‌లో 26 మంది టాపర్స్‌కు రూ. లక్ష రూపాయలు అందించారు. జిల్లా స్థాయిలో 391 మంది టాపర్లకు రూ.50,000 చొప్పున అందజేశారు. నియోజకవర్గ స్థాయిలో 662 మందికి రూ.15,000 చొప్పున ఇచ్చారు. మొత్తం 22,710 మంది టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఈ ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రతి ఒక్క విద్యార్థికి నగదుతోపాటు సర్టిఫికేట్, మెడల్ ఇచ్చారు.

నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్

(మొదటిపేజీ తరువాయి)

వాతావరణ కేంద్రం వివరించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వడగాలు వీస్తాయని తెలిపింది. అదే సమయంలో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే బుధవారం నుంచి శుక్రవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా నైరుతి రుతుపవనాలు ఏపీలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. రాబోయే రెండు, మూడు రోజుల్లో దక్షిణభారతదేశమంతా విస్తరించే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వివరించింది. ఏపీ ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. నైరుతి రుతుపవనాల విస్తరణ ఈ ఏడాది అంచనాకు భిన్నంగా ఉంది. రుతుపవనాలు విస్తరించిన ప్రాంతాల్లో కొన్నిచోట్ల వర్షాలు లేకపోవడం.. మరికొన్నిచోట్ల ఒక మోస్తరుగా, మరికొన్నిచోట్ల కుంభవృష్టిగా కురుస్తోంది. బిపోర్‌జాయ్ తీవ్ర తుఫాన్ తీరం దాటడంతో రుతుపవనాలు మెల్లిగా బలపడి సోమవారం నాటికి కర్ణాటకలో కొన్ని ప్రాంతాలు, ఏపీలో మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. బంగాళాఖాతంలో చాలా ప్రాంతాలకు విస్తరించాయి.రాయల సీమలో కొన్ని భాగాలు, నెల్లూరు జిల్లా కావలి వరకు విస్తరించగా.. ఆదివారం అర్ధరాత్రి తరువాత కోస్తా, సీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో రుతుపవనాలు మధ్య కోస్తా వరకు విస్తరిస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కావలితో ఆగిపోగా.. బంగాళాఖాతంలో రుతుపవనాలు చురుగ్గా ఉండడంతోపాటు ఉత్తరాది గుండా వరుసగా వెస్టర్న్ డిస్టబెన్సులు పయనించాయి. ఈ నెల 22 నాటికి ఏపీ, తెలంగాణల్లో దాదాపు అన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. నైరుతి రుతుపవ నాలు మంగళవారానికి కోస్తాంధ్రలోని పలు ప్రాంతాలు, తెలంగాణకు విస్తరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో రాష్ట్రమంతటికీ విస్తరించి వర్షాలు కురిసే పరిస్థితి ఉందని.. ఉపరితల ఆవర్తనం ఇలాగే కొనసాగితే ఇంకా ముందుగానే రాష్ట్రమంతా విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతుపవనాలు కావలి వరకు విస్తరించడంతో.. ఆదివారం అర్ధరాత్రి తరువాత కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వానలు పడ్డాయి. సోమవారం సాయంత్రం కూడా కొన్నిచోట్ల వర్షాలు పడగా.. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అంచనా వేస్తోంది. అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, శ్రీ సత్యసాయి జిల్లాల్లో భారీ వర్షం కురుస్తుందని అమరావతి ఐఎండీ తెలిపింది. ఈనెల 22 నుంచి వర్షాలు పెరుగుతాయని.. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తుండ టంతో,.. కొద్దిరోజులుగా ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు ఉపశమనం పొందుతున్నారు.

అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూన్ 20: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటనకు బయల్దేరారు. మంగళవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వెళ్లిన ప్రధాని మోదీ.. బుధవారం నుంచి అగ్రరాజ్యంలో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఇండో-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ పర్యటన మంచి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. అంతేగాక, ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో ఇరు దేశాలు కలిసి బలంగా నిలబడుతున్నాయని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఇతర యూఎస్ నాయకులతో నా చర్చలు.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయి. దీంతో పాటు జి20, క్వాడ్, ఇండో-పసిఫిక్ ఎకానమిక్ ఫ్రేమ్వర్క్ వంటి సదస్సుల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాయి. న్యూయార్‌లో నా అగ్రరాజ్య పర్యటనను ప్రారంభించనున్నా. జూన్ 21న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొంటాను. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్న భారత ప్రతిపాదనకు ఆమోదం లభించిన చోట ఈ వేడుకల్లో నేను పాల్గొనే అవకాశం రావడం ఆనందంగా ఉంది అని మోదీ తెలిపారు. న్యూయార్క్ నుంచి తాను నేరుగా వాషింగ్టన్ వెళ్లనున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. వాణిజ్యం, సాంకేతికత, సృజనాత్మకత వంటి పలు రంగాల్లో ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనుకుంటున్నట్లు మోదీ తెలిపారు. రక్షణ రంగంలో పరస్పర సహకారం దిశగా ముందడుగు వేసే ప్రణాళికతో ప్రధాని ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. బైడెన్తో చర్చల్లో రక్షణ పరిశ్రమల రంగంలో ఉమ్మడిగా రక్షణ ఉత్పత్తుల తయారీ, అభివృద్ధికి రోడ్డు మ్యాప్ రూపొందనుంది. ఈ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతుల ఆతిథ్యాన్ని మోదీ స్వీకరించనున్నారు. జూన్ 22న యూఎస్ కాంగ్రెస్ ఉభయసభలనుద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నారు. అమెరికా కాంగ్రెస్లో మోదీ ప్రసంగించడం ఇది రెండోసారి. ఈ ఘనత దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. గతంలో ట్రంప్ హయాంలోనూ మోదీ కాంగ్రెస్ ఉభయసభలనుద్దేశించి మాట్లాడారు. ఇక, అమెరికా పర్యటన తర్వాత ప్రధాని నేరుగా ఈజిప్టుకు వెళ్లనున్నారు. జూన్ 25న రెండు దేశాల పర్యటన ముగించుకుని భారత్ చేరుకోనున్నారు.

ఎలాన్ మస్క్‌ను కలవనున్న ప్రధాని మోడీ

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ప్రధాని ఈరోజు న్యూయార్క్‌లో దిగిన తర్వాత వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను, మేధావులను కలవనున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా టెస్లా సీఈవో, ట్విట్టర్ యజమాని ఎలోన్ మస్క్‌తోనూ సమావేశం కానున్నట్టు తెలుస్తోంది. అంతకుముందు 2015లో కాలిఫోర్నియాలోని టెస్లా మోటార్స్ ఫ్యాక్టరీని సందర్శించిన సందర్భంగా ప్రధాని మస్క్‌ను కలిశారు. అప్పటికీ మస్క్ ట్విట్టర్ ఓనర్ కాదు.

మణిపూర్ హింసపై మౌనమేల ?

న్యూఢిల్లీ, జూన్ 20 : మణిపూర్‌లో రెండు నెలల క్రితం ప్రారంభమైన ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. కేంద్రం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఘర్షణలు అదుపులోకి రావడం లేదు. ఇందులో వంద మందికి పైగా పౌరులు ఇప్పటికే చనిపోయారు. వందల సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. అయినా ఘర్షణలు మాత్రం తగ్గలేదు. కేంద్రంతో పాటు మణిపూర్ ప్రభుత్వం కూడా ఆంక్షలు విధించినా, ఘర్షణలపై విచారణకు ఆదేశించి దర్యాప్తు చేయిస్తున్నా ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే వీటిపై ప్రధాని మోడీ మాత్రం మౌనం వహిస్తున్నారు. మణిపూర్లో 110 మందికి పైగా మరణాలకు, వందలాది మంది నిర్వాసితులు కావడానికి కారణమైన హింసను అడ్డుకునే విషయంలో కేంద్రం తక్షణం జోక్యం చేసుకోవాలని కోరుతూ ఇవాళ 10 విపక్ష పార్టీలు ప్రధాని మోడీకి లేఖ రాశాయి. ఇందులో కాంగ్రెస్‌తో పాటు జేడీయూ, కమ్యూనిస్టులు, తృణమూల్ కాంగ్రెస్, ఆప్ వంటి పార్టీలు ఉన్నాయి. ఆయా పార్టీలు ఉమ్మడిగా రాసిన ఈ లేఖలో పలు అంశాల్ని కేంద్రానికి గుర్తుచేశాయి. ఈ లేఖలో ప్రతిపక్ష పార్టీలు కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం విభజించి పాలించే రాజకీయాలు మణిపూర్లో హింసను అరికట్టడంలో విఫలమయ్యాయని నిందించాయి. మణిపూర్ ముఖ్యమంత్రిని ప్రస్తుత జాతి హింసకు రూపశిల్పి అని కూడా ఆరోపించాయి. ఆయన సకాలంలో నియంత్రణ చర్యలు తీసుకునే ఉంటే హింసను ఆపగలిగే వారన్నారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన తర్వాత కూడా హింస ఆగలేదని, ప్రధాని మోడీ ఇప్పటికైనా మౌనం వీడాలని కోరాయి. మణిపూర్ లో కాల్పులను తక్షణమే నిలిపివేయాలని పిలుపునిచ్చిన ప్రతిపక్ష పార్టీలు అన్ని సాయుధ సమూహాలను తక్షణమే నిరాయుధులను చేయాలని ,తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరాయి. ప్రతిపక్ష పార్టీలు మణిపూర్ ఐక్యత ప్రాదేశిక సమగ్రత కోసం నిలబడతాయని కుకీ తెగకు చెందిన ఇద్దరు మంత్రులతో సహా పది మంది ఎమ్మెల్యేలు కోరినట్లుగా కుకీలకు 'ప్రత్యేక పరిపాలన' డిమాండ్కు వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నారు.

వడగాలుల తీవ్రతపై కేంద్రం అప్రమత్తం..

న్యూఢిల్లీ, జూన్ 20 : దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించినా.. ఇంకా అనేక రాష్ట్రాల్లో ఎండ తీవ్రత కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో వడగాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పలు రాష్ట్రాల్లో ఉన్న వేడి తీవ్రతను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్యశాఖ మంగళవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో భారత వాతావరణ విభాగం సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడగాలుల తీవ్రత ఉన్న రాష్ట్రాల్లో పర్యటించేందుకు కేంద్రం, ఐఎండీకి చెందిన ఐదుగురు అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం వేడి తీవ్రత ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులను సమీక్షించనున్నట్లు కేంద్ర మంత్రి మాండవీయ తెలిపారు. మరోవైపు వేడిగాలులు, వాతావరణ పరిస్థితుల ప్రతికూల ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలను సూచించాలని భారత వైద్య పరిశోధన మండలి కేంద్రమంత్రి ఆదేశించారు. ఈ ప్రభావం ప్రజలపై చూపకుండా ఉండేలా తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. వడదెబ్బ నుంచి ప్రజలను రక్షించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు మాండవీయ తెలిపారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్న రాష్ట్రాలకు చెందిన ఆరోగ్యశాఖ మంత్రులతో త్వరలోనే వర్చువల్ భేటీ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రానున్న రోజుల్లో ఉత్తర ప్రదేశ్, బీహార్, హరియాణా, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం ఈ చర్యలు మొదలుపెట్టింది.

కాపు నేతల మధ్య రాజకీయ యుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేగా ఎందుకు గెలుపొందారో ఆలోచించాలన్నారు. దుర్మార్గపు శాసనసభ్యులను అసెంబ్లీకి పంపించకుండా ఉండడం కోసం రేపు జరగబోయే ఎన్నికలలో వారి మీద పోటీ చేసి చిత్తుగా ఓడించాలని డిమాండ్ చేశారు. సత్తా చూపడానికి ముందుకు రావాలన్నారు. వారిని శాశ్వతంగా రాజకీయాలనుండి తొలిగేలా చేయాలని తెలిపారు. కాపు ఉద్యమాలకు సహాయం చేసిన వారిని విమర్శించడం తగదన్నారు. మీ ప్రసంగాలలో పదే పదే తొక్క తీస్తా, నార తీస్తా, క్రింద కూర్చోబెడతా, చెప్పుతో కొడతా, గుండు గీయిస్తా అంటున్నారు. ఇప్పటి వరకూ ఎంతమందికి తీయించి, క్రింద కూర్చోబెట్టారో, గుండ్లు ఎంతమందికి చేయించారో, ఎంతమందిని చెప్పుతో కొట్టారో సెలవివ్వాలి అంటూ ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. ఇదిలా వుంటే కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకి టీడీపీనేత బుద్దా వెంకన్న బహిరంగ లేఖ రాశారు. బీసీ నేతగా మీకు కొన్ని సూటి ప్రశ్నలు వేస్తున్నా. కాపు కులాన్ని అడ్డుపెట్టుకుని మీరు ఎదుటి పార్టీ వారిని ప్రశ్నిస్తున్న తీరుపై మాకు ఎన్నో అనుమానాలు ఉన్నాయి. ఇప్పటివరకు కాపులకు ఏమీ చేయకపోయినా.. జగన్ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు?. జగన్‌తో లాలూచి పడ్డారా లేకపోతే భయమా? అని బుద్దా వెంకన్న లేఖలో పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను నిందిస్తూ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం రాసిన లేఖపై జనసేన సైనికుల సోషల్ మీడియా యుద్ధం మొదలు పెట్టారు. ముద్రగడను ఉద్దేశిస్తూ ఓ పేద కాపు యువకుడి ఆవేదన అంటూ సోషల్ మీడియాలో లేఖను వైరల్ చేసున్నారు. 'ఈ లేఖ మీకు రాసినందుకు.. మీకు కోపం రావాలన్నా రెడ్డి గారి పర్మిషన్ కావాలి కదండీ. ఆంధ్రప్రదేశ్‌లో కాపులను విలన్లుగా చూపించి మీ పబ్బం గడుపుకున్నారు. కాపులకు రిజర్వేషన్ ఇవ్వను అని జగన్ చెప్పినా.. మీరు ఆయనకు మద్దతు ఎందుకిచ్చారండీ? కాపుల రిజర్వేషన్ అంశాన్ని జనసేన మేనిఫెస్టోలో పెట్టిన పవన్ కళ్యాణ్ మీకు శత్రువు ఎలా అయ్యారండీ? కులాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలలో మంత్రి పదవులు చేపట్టి, ఇప్పుడు కులంతో సంబంధం లేనట్టు మాట్లాడతారు ఏంటండీ? ప్రజారాజ్యం పార్టీకి ఎదురు నిలబడి ఓటమి చెందారండి మీరు. పవన్ కల్యాణ్ ధైర్యానికి, కమిట్మెంట్ కి సరితూగే వ్యక్తి మీరు కానే కాదు.. ముద్రగడ గారూ. ప్రజల్లో ప్రేమను మేము రోజురోజుకూ పొందుతూ ఉంటే మీ కళ్ళను రెడ్డి గారి పంచె సందులో ఏమైనా పెట్టుకున్నారా? ప్రజలు మంత్రులను నిలదీయడం మీరు రెడ్డి గారి పంచె సందులో నుంచి మీ కళ్ళను తీసి బాహ్య ప్రపంచాన్ని చూస్తే తెలుస్తుందని అంటూ విమర్శలు గుప్పించారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

(మొదటిపేజీ తరువాయి)

జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రదానం కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. జగనన్న ఆణిముత్యాల కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులకు శుభాశిస్సులు.. వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు. రాష్ట్రంలో 22,710 మంది పది, ఇంటర్ విద్యార్థులను ఎంపిక చేసి అవార్డులు ఇస్తున్నాం. ఇవాళ సత్కరించబడుతున్న విద్యార్థుల నుంచి తోటివారిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం. చిన్నస్థాయి నుంచే ఇలాంటి అవార్డులు పొందేలా స్ఫూర్తివంతమైన కార్యక్రమం ఇది. అలాంటి విద్యార్థులను తయారు చేసిన ఉపాధ్యాయులను కూడా సత్కరిస్తున్నాం. వీరి ద్వారా తోటిఉపాధ్యాయులకు స్ఫూర్తి కలుగుతుంది. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందే ఆనందం చూడాలని, విద్యార్థుల్లో స్ఫూర్తి రావాలని ఈ కార్యక్రమం చేపడుతున్నాం. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నా.. విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలో విద్య అన్నది సంక్షేమం కాదు.. అది ఒక పెట్టుబడి అని భావించి పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలనే ఉద్దేశంతో సీఎం వైయస్ జగన్ కృషి చేస్తున్నారు. విద్యార్థులకు బోధనతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. నేను విద్యాశాఖ మంత్రిగా ఉండటం గర్వంగా భావిస్తున్నాను. విద్యరంగంలో ఇన్ని కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని గర్వంగా చెబుతున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సామాన్య కుటుంబం నుంచి వచ్చారు.కార్పొరేట్కు ధీటుగా ఫలితాలు సాధించి ఆణిముత్యాలుగా నిలిచారు. ఇటువంటి కార్యక్రమాల్లో నేను కూడా భాగస్వామిగా ఉండటం గర్వంగా భావిస్తున్నాను. క్లాస్ రూముల్లో స్మార్ట్ టీవీలు పెట్టాం. అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో నాలుగు ఐదు చోట్ల మాత్రమే స్మార్ట్ టీవీల్లో బోధనలు చేస్తున్నారు. కానీ మనరాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూళ్లలో ఇలాంటి ఏర్పాట్లు చేశామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న సీఎం జగన్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ.. ఆణిముత్యాలు అవార్డులు అందుకుంటున్న విద్యార్థులకు ఆశీస్సులు అందజేస్తూ మంత్రి సెలవు తీసుకున్నారు.

పేదలపై పన్ను భారం

నెల్లూరు, జూన్ 20 (మనం న్యూస్): కరెంట్, గ్యాస్, నిత్యవసరాల ధరలు విపరీతంగా పెంచేశారని టీడీపీ నేత నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారిని హింసించి జగన్ ఆనందపడుతాడని మండిపడ్డారు. జిల్లాలోని రాపూరులో లోకేశ్‌ను కలిసిన స్థానికులు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రాగానే పన్నుల భారం తగ్గిస్తామన్నారు. అలాగే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.28,147 కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లిం చారని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్‌ను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలను కొనసాగిస్తామన్నారు.

శ్రీవాణి ట్రస్ట్ నిధులు దుర్వినియోగం కాలేదు

(మొదటిపేజీ తరువాయి)

శ్రీవాణి ట్రస్టును ఏర్పాటు చేశాం. ఈ నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాలతోపాటు తెలంగాణ, పాండిచ్చేరి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని గిరిజన, ఎస్సీ, మత్స్యకార గ్రామాల్లో మొత్తం 2,445 ఆలయాల నిర్మాణం జరుగుతోంది. ట్రస్ట్ నిధులతో పురాతన ఆలయాల పునరుద్

బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లి క్రైమ్, జూన్ 20, మనం న్యూస్: రోడ్డు పక్కన నడిచి వెళుతున్న వ్యక్తిని బైకు ఢీకొనడం తో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన సోమవారం రాత్రి కదిరి రోడ్డులో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. ప్రశాంత్ నగర్ లో కాపురం ఉంటున్న మల్లికార్జున (48) ఎన్టీఆర్ సర్కిల్ నుంచి రోడ్డు పక్కన నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని బైకు ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు తున్నాడు. వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నాడు- నేడు పనులపై జాప్యం తగదు

రామసముద్రం , జూన్ 20, మనం న్యూస్: మనబడి నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా డీఈవో ఎస్ పురుషోత్తం ఎంఈఓ హేమలతను ఆదేశించారు. రామసముద్రం మండలం చంబకూరు హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో నాడు నేడు పనులను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే సహించబోమని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఎక్కడ కూడా నాడు నేడు పనులకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఎక్కడైనా ఎటువంటి సమస్య ఉన్నా, నిధులు లేమీ ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన చెప్పారు.

రీచ్ ఆగినా ఆగని ఇసుక ట్రాక్టర్లు

- అక్రమంగా తరలిపోతున్న ఇసుక

తొట్టంబేడు, జూన్ 20, మనం న్యూస్ : మండలంలోని విరుపాక్షపురం ఇసుక రీచ్ కాంట్రాక్టు కాలం పూర్తి అయినందున రీచ్ ను ఆపేశారు. అయినప్పటికీ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. పెన్నలపాడు, పూడి గ్రామ రహదారుల మీద ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.ఇసుకను జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మా ణానికి ఇసుక కొరత ఏర్పడే అవకాశం ఉన్నది. అధికారులు స్పందించి ఇసుక అక్రమంగా తరలించే వారికి అడ్డుకట్ట వేయాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

సెక్రటరీలను 6 గ్రేడ్ నుండి 3 వ గ్రేడ్‌కు కుదించాలి

- జనరల్ సెక్రటరీ ఆనంద్ బాబు

తొట్టంబేడు, జూన్ 20, మనం న్యూస్ : ఉమ్మడి రాయలసీమ జిల్లా పంచాయతీ రాజ్ సర్వీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కందుకూరి ఆనందబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేయు పంచాయతీ కార్యదర్శిలను ఇప్పుడు ప్రస్తుతం 6రు గ్రేడ్ లుగా ఉన్న కార్యదర్శులు ను 3డు గ్రేడ్ లు కుదించాలని 1నుండి 4గ్రేడ్ లు 2రెండు గ్రేడ్ లు గా 5.6. గ్రేడ్ లను 3గ్రేడ్ లు కుదించాలని పంచాయతీ కార్యదర్శులకు త్వరగా ప్రమోషన్ ఇవ్వాలని డి.డి.ఓ లు గా ఉన్న కార్యదర్శి లకు గ్రామ సచివాలయాలపై పూర్తి అధికారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి పేరును గతంలో ఉన్న ఇ.ఓ గా పేరు మార్చాలని గ్రామ సచివాలయం డి. డి.ఓ లుకు గేజిటెడ్ హోదా వారి వారి శాలరీలని అనుసరించి అర్హత ఉన్న కార్యదర్శులకు గేజిటెడ్ హోదా ఇవ్వాలని ఉమ్మడి రాయల సీమ జిల్లాల పంచాయతీ రాజ్ సర్వీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కందుకూరి.ఆనందబాబు ప్రభుత్వాన్ని కోరారు.

భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ సంఘం అధ్యక్షుడు

బంగారుపాలెం, జూన్ 20, మనం న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణికి భువనేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిత్తూరు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు బంగారుపాలెం మండలం 170 గొల్లపల్లి సర్పంచి కోకో ప్రకాష్ నాయుడు మంగళవారం నారా భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజల ముంగిటకే సంక్షేమం, పౌర సేవలు జగనన్న సురక్ష లక్ష్యం

- కమిషనర్ జె అరుణ

చిత్తూరు, జూన్ 20, మనం న్యూస్ : ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చిత్తూరు నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం పై నగర పాలక సంస్థ పరిధిలోని 50 వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు, వార్డు కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నగర మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాంగణేష్, వార్డు కార్పొరేటర్లు, కో ఆప్షన్ నెంబర్లు, ఇతర ప్రముఖులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ... జూలై 1 నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం కోసం నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి వార్డు సచివాలయం పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన కల్పించి అవసరమైన మేర సమాచారం, రికార్డులు సేకరించాలన్నారు. సదరు గృహంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా? విద్యార్థులకు, యువత, ఇతర పథకాల లబ్ధి కోసం సర్టిఫికెట్లు ఏమైనా అవసరం ఉందా? సంక్షేమ పథకాలు అన్ని అందుతున్నాయా? అర్హులుగా ఉన్నా ఏదైనా పథకం నుంచి లబ్ధి కలగాల్సి ఉందా? అనే సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించాలన్నారు. ఈ సమాచారం ఆధారంగా ఆయా వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించే ప్రత్యేక క్యాంపు కార్యక్రమంలో వారికి అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా చేసి ఇవ్వడం, సంక్షేమ పథకాలలో లబ్ధి కోసం 1902 ద్వారా గ్రీవెన్స్ నమోదు చేయడం జరుగుతుం దన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా, చిత్తశుద్ధితో నిర్వహించాలని, ఇందుకోసం వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర సమాచార సేకరణ నిమిత్తం ప్రత్యేక ఆప్ ను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వార్డు స్థాయిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కార్యదర్శులు, వాలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వాలంటీర్లు.. సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల బృందం క్షేత్రస్థాయిలో అందుబాటులోకి వస్తున్నందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, హౌసింగ్ ఏఈ శ్రీధర్, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం

- ఉచిత వైద్య సేవలను ప్రజలందు సద్వినియోగం చేసుకోండి
- ఎంత ఖర్చు అయినా నా ప్రజలు కోసం భరిస్తా
- పనపాకం మెడికల్ క్యాంపులో.... యంఎల్ఏ చెవిరెడ్డి

చంద్రగిరి, జూన్ 20, మనం న్యూస్:చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలందరు ఆరోగ్యగా ఉండడమే తమ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,తుడచైర్మెన్,డా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు.చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ లోని అరిగిలవారిపల్లి ప్రాథమిక పాఠశాల, పనపాకంహైస్కూల్, రవణప్పగారిపల్లి లలో,స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం యంఎల్ఏ పనపాకంలో మెడికల్ క్యాంపులను సందర్శించారు. అనంతరం మెడికల్ క్యాంపు లో శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బి పి పరీక్ష, చేయించుకున్నారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలను,వైద్య సిబ్బందిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరి ఆరోగ్యమే తమ ముఖ్య ఉద్దేశమని అందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని చెవిరెడ్డి కోరారు.పనపాకం హైస్కూల్ లోని విద్యార్థిని,విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. హైస్కూల్ లోని విద్యార్థులు అందరూ వైద్య పరీక్షలు చేయించుకొన్నారు.విద్యార్థులు కు చాక్లెట్లు అందజేశారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నారు. అందుకే రూ2,950 విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా చేపడుతున్నామని ఆయన అన్నారు.సుమారు 25 రకాల వైద్య పరీక్షలను చేయించడంతోపాటు వారి ఆరోగ్య వివరాలను గోప్యంగా సంబంధిత వ్యక్తికి సీల్ కవర్లలో అందజేయనున్నట్టు వెల్లడించారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉంటే వారికి వైద్య సేవలను తామే తీసుకెళ్లి ఆసుపత్రుల్లో చేర్పించి వైద్యం అందిస్తామన్నారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ వైద్య శిబిరానికి వచ్చి వైద్య సదుపాయాలను పొందాలని ఆయన అన్నారు.ఈసీజీ,రక్త పరీక్షలను, ప్రతి ఒక్క వ్యక్తి చేయించు కోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,ప్రోటోకాల్ ఆర్డీవో భాస్కర్ నాయుడు, ఎంపీడీవో రమేష్ బాబు,ఎమ్మార్వో శిరీష,డి ఎల్ పి ఓ రూపరాణి, ఈవో పీఆర్డి శశిరేఖ,,వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పార్టీ నాయకులు అగరాల దేవారెడ్డి, జూపార్కు డైరెక్టర్ మణి యాదవ్, పానేటి చెంగల్రాయులు, సి హెచ్ రెడ్డెప్ప, వరలక్ష్మి, కసాగోపాల్, నాగభూషణం, డిచెంగల్రాయులు, పంచాయతీ కార్యదర్శి శిరీష, ఎఎన్‌యం. గౌరి, నాగసుధారారి. మాదవి, చేతు మాదవి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

తారక్ నాథ్ 19వ వర్ధంతికి అన్నదానం

శ్రీకాళహస్తి, జూన్ 20, మనం న్యూస్: భారతీయ స్టేట్ బ్యాంక్ శ్రీకాళహస్తి బ్రాంచ్ కామ్రేడ్ వై తారకనాథ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ సర్కిల్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ హోదాలో యూనియన్‌కు ,సభ్యులకు ఎనలేని సేవలు అందించిన మహా గొప్ప నాయకుడు తార్కనాదని శ్రీకాళహస్తి బ్రాంచ్ యూనియన్ సెక్రటరీ పి.చిన్న మునెయ్య అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జయరామరావు వీధిలోని భారతీయస్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ లో కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా యూనియన్ సెక్రటరీ మునెయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి వివిధ పుష్పాలతో అలంకరణ చేసి బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.మధ్యాహ్నం బ్యాంకు ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ మేనేజర్ స్వప్నప్రియ, ఆర్.ఏ.సి చీఫ్ మేనేజర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ యూనియన్ సెక్రటరీ మునయ్య మాట్లాడుతూ కామ్రేడ్ తారకనాథ్ యూనియన్ సభ్యులకు ఎనలేని సేవలు అందించిన మహా గొప్ప నాయకుడని జూన్ 2004 సంవత్సరంలో యూనియన్ సభ్యులను ఉద్దేశిస్తూ తిరుపతి ప్రాంతీయ కార్యాలయం ముందు మాట్లాడుతూ హఠాన్మరణం చెందారు.ఆ రోజు నుండి రాష్ట్రంలోని ప్రతి స్టేట్ బ్యాంక్ శాఖ యందు కామ్రేడ్ తార్కనాథ్ పేరు మీద సేవా కార్యక్రమాలు జరుపుతున్నామని ఆయన తెలిపారు.శ్రీకాళహస్తి శాఖ నందు తారకనాథ్ వారి 19వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సురేష్, ప్రియా, భార్గవి, పూజ, రామరాజు, శివకుమార్, బాలకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, లావణ్య, గోపీనాథ్ ,సాయి, పద్మావతి, రఫీ ,ఫిరోజ్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పేరుతో దోపిడీ

- పి.డి.యస్ ఎస్.జాకీర్

శ్రీకాళహస్తి, జూన్ 20, మనం న్యూస్: తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలు పేరుతో తల్లిదండ్రుల దగ్గర నుండి దోపిడీకి గురిచేస్తున్నారని విద్యాశాఖధికారులుకు యాజమాన్యాలకు అమ్ముడుపోయారని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర కోశాధికారి ఆరోపించారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలొ పి.డి.యస్.యు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... తిరుపతి, పుత్తూరు, రేణిగుంట, శ్రీకాళహస్తి ప్రాంతాలలో పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఏటువంటి అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు పేరుతో విద్యా ర్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని, విద్యార్థి సంఘాలగా అనేక పిర్యాదులు చేసిన ఎటువంటి విచారణ, చర్యలు చేపట్టలేదు అన్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పేరుతో ప్రభుత్వం టెండర్ ద్వారా ఒక్కో విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్కులు.మూడు జతల యూనిఫామ్ కుట్టుకూలీతో సహా,ఒక జత బూట్లు సాక్షులతో సహా, బెల్టు, స్కూల్ బ్యాగ్ తో పాటు,డిక్షనరీ ఇలా అన్నిటికీ కలిపి కేవలం మొత్తం 2,400 రూపాయలు ఖర్చు చేస్తుందని, అదే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో వారు ఇచ్చే 7,8 పుస్తకాలకే 6,000 నుండి 10 వేల రూపాయలు తీసుకుంటున్నారు. వాళ్ళ ఆదాయం మొత్తం సగ భాగం పుస్తకాల్లోనే సంపాదిస్తున్నారు. ఫీజులు డొనేషన్ల రూపంలో మరియు పాఠ్యపుస్తకాలతో సహా దోపిడికి గురి చేస్తున్నారని, పాఠశాల కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు రెన్యువల్ విషయంలో మామూళ్లు తీసుకొని అనుమతలు ఇస్తున్నారని అందుకే ప్రతి ఏటా నియోజవర్గ కేంద్రాలలో అనేక కార్పొరేట్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.అదే విధంగా గుర్తింపు లేని పాఠశాలల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా వసూలు చేశారని అందుకే గుర్తింపు లేని పాఠశాలల వివరాలు ప్రకటించ లేదన్నారు. కావున ఇప్పటికైనా స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తనిఖీ సమయంలో విద్యార్థి, యువజన సంఘాలను అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ డివిజన్ కార్యదర్శి .ముబషీర్ . ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్‌కి ఘనంగా సన్మానం

బంగారు పాల్యం, జూన్ 20, మనం న్యూస్ : రాష్ట్ర పాల ఏకిరి మాజీ జడ్పీ చైర్మన్ రాయి దుర్గ నియోజవర్గం పరిశీలకుడు ఎంబి కుమార్ రాజా ను బంగారు పల్లి మండలం లోని ఆయన స్వగృహం నందు పాల ఏకిరి కులస్తులు మంగళవారం ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలా ఏకిరి కులస్తులు సురేంద్ర. రవి. రెడ్డప్ప. హోటల్ రవి. దాము. శివ. ధనంజయ. వేణుగోపాల్. మూర్తి. జీవ. యుగంధర్. చిట్టిబాబు. వెంకటేశు. చిట్టిబాబు పలువురు పాల ఏకిరి కులస్తులు ఘనముగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజకవర్గ పరిశీలకుడు కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుంగనూరు శాసనసభ్యులు జిల్లా పెద్దాయన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎంపీ పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట రెడ్డికి నా తోటి పాల యకిరి కులస్తులకు నా వంతు ఎల్లవేళలా సహాయాలు సహారాలు చేస్తానని ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉండి సేవ చేస్తానని తెలిపారు. అలాగే 2024 ఎన్నికల్లో మరొకసారి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుక ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల ఏకిరి కులస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష అధికారులకు అవగాహన సదస్సు

బంగారుపాలెం, జూన్ 20, మనం న్యూస్: బంగారుపాళ్యం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మంగళవారం తాసిల్దార్ సిబ్బందికి. ఎంపీడీవో సిబ్బందికి. పలు శాఖల సిబ్బంది లకు జగనన్న సురచిత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తాసిల్దార్లు మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి 30వ తేదీలోగా బంగారుపాలెం మండలములోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చూడడమే అధికారుల ఉద్దేశమని అన్నారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు ప్రజలకు అర్థమయ్యే విధంగా వారికి మోటివేషన్ చేయించి వారికి ల్యాండ్ పాస్ బుక్కు ఇంటి పట్టాలు వైఎస్ఆర్ గృహాలు నిరుపేదలకు ఇంటి స్థలాలు ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించే విధంగా చూడడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీరు సుప్రతా పరిశుభ్రత మరుగుదొడ్లు సమస్యలను పరిష్కరించే విధంగా చూడడమే అధికారుల బాధ్యతని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. తాసిల్దార్ బెన్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామసముద్రం ఉప విద్యాశాఖ అధికారిగా ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ

రామసముద్రం, జూన్ 20, మనం న్యూస్: నూతన ఉప విద్యాశాఖ అధికారిగా వచ్చిన ఆంజనేయులు ఈరోజు ఎంఆర్సి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ ఆత్మీయ ఆహ్వాన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హేమలత మరియు ఎస్ టి యు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు అయూబ్ ఖాన్ , రాష్ట్ర నాయకులు కడియాల మురళి, మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఆర్థిక కార్యదర్శి సురేష్ ,సిపియస్ కన్వీనర్ శంకర్ ,మనో హర, ప్రకాష్ రెడ్డి, చెంగలరాయచారి , శ్రీరాములు రెడ్డి, సుబ్బారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, శేఖర్, వెంకట ప్రసాద్, నరసింహులు, సయ్యద్, సుధాకర్, కుసుమ, శివ కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.

సచివాలయ సేవలను విస్తృతం చేయండి

- నాడు - నేడు పనులు పూర్తికాక పోవడంపై విద్యాశాఖాధికారులపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్
- పాలసముద్రం మండలంలో క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యటన చేసిన జిల్లా కలెక్టర్

చిత్తూరు, జూన్ 20, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించేందుకు తీసుకొని వచ్చినా సచివాలయ వ్యవస్థ సేవలను పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాలసముద్రంమండలంలో క్షేత్రస్థాయిలో విస్తృతంగాపర్యటన చేసి సచివాలయాల తనిఖీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలన , జగనన్న హౌసింగ్ లేఔట్లలో గృహ పురోగతి, రీసర్వే తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలోవిస్తృతంగా పర్యటించి పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా తొలుత జిల్లా కలెక్టర్ టి ఎన్ ఆర్ పురం అంగన్వాడీ కేంద్రం లో ఆకస్మిక తనిఖీ చేసి అంగ న్వాడీ కేంద్రంలో గల పిల్లల హాజరు, వారికి అందిస్తున్న పోషకాహారం తదితర అంశాలపై అంగన్వాడి కార్య కర్తను ఆరా తీశారు. ఈ అంగన్ వాడీ కేంద్రం నందు 25 మంది పిల్లలు ఉండగా 20 మంది పిల్లలుహాజరయ్యారని కార్యకర్త కలెక్టర్ కు వివరిం చారు. పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని రక్తహీనత లేకుం డా తీసుకోవాల్సిన చర్యలు పై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం నరసింహపురం గ్రామ సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను సత్వరమే అందించేలా సేవలను పెంచేలా సచివాలయ సిబ్బంది పని చేయాలన్నారు. తదుపరి తిరుమల రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు - నేడులో భాగంగా జరుగు తున్న 10 కాంపో నెంట్లు పనులు పూర్తి కాకపోవడంపై విద్యాశాఖాధికారులపై అసహనం వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని, పనుల వలన విద్యార్థులకు అసౌకర్యం కల్పించరాదని ప్రధానోపాధ్యాయులు ఆదేశించారు. అనంతరం పాల సముద్రం హౌసింగ్ లేఔట్ నుపరిశీలించ గా మొత్తం 45 ఇండ్లు మంజూరు కాగా 13 ఇండ్లు పూర్తి కావడం జరిగిందని మిగిలిన ఇండ్లు పురోగతిలో కలవని హౌసింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.తదుపరి పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.. దీనితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క పరిసరాలనుశుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీ ఓ ప్రేమ్ రాజ్ కుమార్,తాహిశీల్దారు బాబు, హౌసింగ్ డిఈ వెంకటేశ్వర్లు, ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

రామసముద్రం, జూన్ 20, మనం న్యూస్: సైబర్ నేరాలపై సెల్ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ అన్నారు.మండలంలోని చెంబకూరు పంచాయితీ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆయన సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రజలతో మాట్లాడుతూ,సైబర్ నేరాల పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ,మొబైల్ ఫోన్లకు వచ్చే అపరిచిత కాల్స్ ను నమ్మొ ద్దని, మీ ఫోన్లకు వచ్చే ఓ టి పి లను ఇతరులకు తెలియనియ్యకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వకూడదని సూచించారు.. కాగా మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ అమ్మకాలపై నిషేధం ఉందని ఎవరైనా అమ్ముతున్నట్ల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియచెయ్యాలని ఎస్సై తెలిపారు.. ఈ కార్యక్ర మంలో హెడ్ కానిస్టేబుల్ గెంగిరెడ్డి, సచివాలయ ఉమెన్ పోలీస్ రేవతి, కానిస్టేబుళ్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుప్పంలో భారతీయ జనతా పార్టీ అత్యవసర సమావేశం

కుప్పం, జూన్ 20, మనం న్యూస్: కుప్పంనియోజకవర్గ అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించబడింది జిల్లా ఇన్చార్జిగా నూతన చిత్తూరు జిల్లా నూతన ఇన్చార్జిగా ఎన్నికై మొట్టమొదటిగా కుప్పం అసెంబ్లీకి విచ్చేసినటువంటి పెద్దలు రఘు రామిరెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నా వంతు కుప్పం అసెంబ్లీ లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది అలాగే ఈ సమావేశ ఉద్దేశ్యం 26వ తేదీ చిత్తూరులో జరుగు బిజెపి బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కుప్పం మరియు నాలుగు మండలాల నుండి నుండి సుమారు 500 మంది కార్యకర్తలతో బహిరంగ సభకు పాల్గొంటామని అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ జి శివశంకర్ చెప్పడం జరిగింది ఈ సమా వేశానికి నాలుగు మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

రామకుప్పం, జూన్ 20, మనం న్యూస్: రామకుప్పం మండలం శింగసముద్రం గ్రామ పంచాయితీ జీడీమాకులపల్లిలో మంగళవారం ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడతూ సి. ఎం వై. ఎస్ జగనన్మోహన్ రెడ్డి అభివృద్ధి పథకాలు ప్రతి కుటుంబానికి అందించాలన్న ఆశయంతో ఎన్నికలు మునుపు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ నవరత్నాలు పథకాలను రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అందిస్తున్న ఘనత సి.ఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందాన్నారు వై. సి. పి ప్రభుత్వం నాలుగేళ్లు పాలనలో ప్రజలకు అందించిన అభివృద్ధిపథకాలు వివరాలు పట్టికను గడపగడపకి వెళ్లి అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదాని తెలుసుకొని గ్రామవాలంటీర్ సక్ర మంగా పనిచేస్తున్నారా లేదాని తెలుసుకొని కొన్ని సమస్యలను అది కార్ల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో మం డల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి ఎం.పి.పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ కొకన్వీనర్ చంద్రారెడ్డి చంగారెడ్డి స్థానిక ఎం.పి.టి.సి సర్పంచ్ మరియు సచివాలయ సిబ్బంది వై.సి.పి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

381 రోజులుగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

కుప్పం, జూన్ 20, మనం న్యూస్ : కుప్పం మున్సిపల్ సంబంధించి టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 381 రోజుకు చేరుకుంది. మంగళవారం జి. పవిత్ర, జి.రవి పెళ్లి రోజు సందర్భంగా అన్న క్యాంటీన్ ద్వారా 500 మందికి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. రవి గారిని టీడీపీ నాయకులు ఘనంగా సన్మా నించారు. ప్రతి రోజు మధ్యాహ్నం పేదలకు ఉచితంగా భోజనం అంది స్తున్నామని అన్న క్యాంటీన్ నిర్వాహకులు రవిచంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డా. సురేష్ బాబు, ఎన్. టి. ఆర్ కాలనీ యువ నాయకులు ఇర్ఫాన్, రమేష్, జిలానీ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరిని రెగ్యులర్ చేయాలి

పాకాల, జూన్ 20,మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని కాంట్రాక్ట్ లెక్చరర్లు జె.ఏ.సి కార్యాచరణలో భాగంగా 2014 జూన్ రెండు నాటికి జూనియర్,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు అందరిని రెగ్యులైజేషన్ చేయాలని పాకాల బస్టాండ్ కూడలిలో ఉన్న దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,విగ్రహానికి వినతిపత్రం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా జెఏసి నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మా గోడును ఆలకిస్తారని ఆశిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాప కులు బాలు, చలమారెడ్డి, చంద్ర, విజయలక్ష్మి, బేబీ, తదితరులు పాల్గొన్నారు.

నారద వైష్ణవ పుష్కరణిలకు ఆధ్యాత్మిక శోభను తెస్తాం

- ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, జూన్ 20, మనం న్యూస్ : పట్టణంలోని నారదా పుష్కరని, వైష్ణవి పుస్కారనిలను ఆధ్యాత్మికంగా తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణానికి తలమానికమైన నారదా పుష్కరణి, వైష్ణవి పుస్కారణి లను ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ నూకరత్నంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు కోనేరులను ఆధ్యాత్మికంగా ఆధునికరణ చేసి అక్కడ ఆధ్యాత్మికత ఉట్టిపడేలాగా ప్రతిరోజు సాంస్క్ృతిక కార్యక్రమాలును నైరుతి భాగంలో వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న యువతి యువకులకు సంగీతము, నృత్యము, నట్యము, యోగా శిక్షణ కార్యక్రమం వివిధ కళలను ప్రదర్శించే వీలుగా వేదిక ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కోనేరు లోపల చుట్టూలైటింగ్ సౌండ్ సిస్టనీ ఆధునికరణ చేస్తామన్నారు. ఆధ్యాత్మికంగా వాతావరణం లో తీర్చిదిద్దంగ కార్యక్రమంలో పాలకమండ సభ్యురాలు పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు చింతామణి పాండు, దేవ స్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ రాజేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పట్టణ ప్రముఖులు కంట ఉదయ్ కుమార్, భాస్కర్ ముదిరాజ్, యట్టిరాజులు, పేరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు చార్జీలు తగ్గించకపోతే విద్యుత్ ఉద్యమం తప్పదు

- సిపిఐ, సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శులు ఎస్ నాగరాజు , వాడ గంగరాజులు హెచ్చరిక

చిత్తూరు, జూన్ 20, మనం న్యూస్: విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వినియోగదారులపై వారిని మోపడాన్ని ఉపసం హరించుకోవాలని కోరుతూ బుధవారం గాంధీ రోడ్ లోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినియోగదారులకు కరపత్రాలనువిడుదలచేశారు. సామాన్య మధ్య తరగతి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగ రాజు, సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు,లు పిలుపు నిచ్చారు. మంగళవారం చిత్తూరు గాంధీ రోడ్డులోని విద్యుత్తు ఈఈ కార్యాలయం వద్ద విద్యుత్ బిల్లులతో కరెంట్ షాక్ కరపత్రాలు వినియోగ దారులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగ రాజు గంగరాజులు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సర్దుబాటు చార్జీల భారం పేరుతో ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వ మోపడం దారుణం అన్నారు. అప్పుల కోసం వైసీపీ ప్రభుత్వం కేంద్రం లోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం దారుణం అన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పై ఆధాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని ఎందుకు డిమాండ్ చేయరు అని ప్రశ్నించారు. ప్రపంచంలో సోలార్ విద్యుత్ రేట్లు యూనిట్ కి రూపాయి 50 పైసలు పడిపోయిందని కానీ ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ చార్జీలు పెంచడం తగదన్నారు. విద్యుత్ బారాలపై సిపిఎం, సిపిఐ ఇంటింటికీ తిరిగి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అని విమర్శించిన సీఎం జగన్మోహన్ రెడ్డి బాదుడులో అందరిని మించిపోయారని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలతో కార్పొరేట్ కంపెనీలు బాగుపడ్డాయని విద్యుత్తు రంగం నాశనం అయిందని ఫలితంగా ప్రజలపై తీవ్రమైన బారాలు పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గేంతవరకు మరో విద్యుత్ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కే సురేంద్రన్, బాలసుబ్రమణ్యం ,సిపిఐ నాయకులు మణి, దాసరి చంద్ర,, విజయ గౌరీ ,రమాదేవి, జమ్మిలాబి, బాలాజీరావు, రఘు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ తగ్గించాలని కరెంట్ చార్జీలు తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వినియోగదారులను దగా చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా 24వ తేదీన సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వ ర్యంలో అఖిలపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఎస్టియు కార్యాలయంలో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.

80 శాతం పూర్తైన శ్రీసుబ్రహ్మణ్య స్వామి విగ్రహ నిర్మాణ పనులు

- ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి
- శుక్రవారం 23న తలనీలాలు బహిరంగ వేలంపాట
- పాల్గొన దలచినవారు పదివేల రూపాయలు డిపాజిట్

పాకాల, జూన్ 20, మనం న్యూస్ : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఉన్న ఆనందగిరిపై వెలిసిన శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయం ప్రాంగణంలో యాభై నాలుగు అడుగుల శ్రీసుబ్రహ్మణ్య స్వామి విగ్రహ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుచున్నవని,ఇప్పటివరకు ఎనభై శాతం పనులు పూర్తయ్యాయని ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎనభై శాతం వరకు విగ్రహం పనులు పూర్తి చేశామని,మిగతా పనులు పూర్తి చేయడానికి దాతలు ఒక అడుగు నిర్మాణానికి 51 వేల రూపాయలు ఇచ్చిన దాతలు పేర్లను శిలాఫలకంపై లిఖించడం జరుగుతుందని తెలి పారు. త్వరగా దాతలు ముందుకు వచ్చి తమ విరాళాలను అందజే యాలని చెప్పారు. విగ్రహ నిర్మాణ పనులను ఒంగోలుకు చెందిన శిల్ప కళాకారులు ఇక్కడే ఉంటు న్నారని, వారికి వసతి ఏర్పాటు చేసి విగ్రహ నిర్మాణ పనులు చేస్తున్నారని తెలిపారు. శ్రీసుబ్ర మణ్య స్వామి గుడి నుండి చెన్నుగారిపల్లి గేటు వరకు లింకు రోడ్డు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ రోడ్డు పనులకు నిర్మాణానికి చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా నిధులు మంజూరు చేయడం జరిగి ందని తెలిపారు. వీటితో పాటు ప్రసాదాల తయారీ భవనం ఆలయ ప్రహ రీ గోడ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని త్వరలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నిర్మించే అభివృద్ధి పనులు చెవిరెడ్డి సహాయ సహకా రాలతో ముందుకెళ్తున్నామని తెలిపారు.ఆలయంలో ప్రతి మంగళవారం, శుక్రవారం రోజున ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి ంచడం జరుగు తుంది అని తెలిపారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ముని శేఖర్ రెడ్డి, అర్చకులు కృష్ణమూర్తి శర్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, సిబ్బంది మణి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ కృష్ణయ్యను సస్పెండ్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- టీడీపీ నేతలు డిమాండ్

రామకుప్పం, జూన్ 20, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పం టి. డి. పి కార్యాలయంలో మంగళవారం టి. డి. పి నేతలు ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామ కుప్పం ఎస్. ఐ బి. కృష్ణయ్య ఉన్సిగానిపల్లె మాజీ సర్పంచ్ మహాదేవి, ఆమె భర్త టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జయశంకర్ లను కులం పేరుతో దూషిస్తూ, అసభ్యపదజాలంతో తిడుతూ,ఎన్ కౌంటర్ చేస్తానని బెదిరించినందుకు ఆయన్ను వెంటనే సస్పెండ్, చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నికృష్ణ, తెలుగు యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్ వెంకటాచలం లు డిమాండ్ చేశారు, సాక్షాతూ కోర్టు ఆవరణలో ఎస్ ఐ కృష్ణయ్య తను పోలీసు అధికారి అన్న విషయం మరిచి దళిత సర్పంచ్ దంపతుల ను సభ్య సమాజం తల దించుకునెలా దుర్భాసలాడటం దారుణమన్నారు. ఉన్నతాధికారులు సత్వరం స్పందిం చి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. టీడీపీ శ్రేణులతో బాటు, సామాన్య జనం తమకు న్యాయం చేయాలని ఎస్ ఐని కలిస్తే అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులు ఒత్తుతూ దుర్భాషల తో బెదిరించడం ఎస్ ఐ కి అలవాటుగా మారిందన్నారు. ఆయన వల్ల మండలంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు ఎస్ఐపై పోలీసు శాఖ ఉన్నతా ధికారులు చర్యలు తీసుకో కపోతే పోలీసుశాఖ పై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. ఈ సమావేశంలో నేతలు రామమూర్తి, కామరాజు నాయక్, రామకృష్ణప్ప, వెంకటరమణ, రామలింగారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, మంజు నాథ్, విజయ్ కుమార్ రెడ్డి, కోల్లుపల్లి బాబు, పెరుమాళ్, వెంకటరమణ, రఘు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్

చిత్తూరు, జూన్ 20, మనం న్యూస్ : ఎక్కడైతే తారతమ్యం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా, బాల బాలికలు సమానంగా ఉన్న ప్రదేశమే పాఠశాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పిసిఆర్ హైస్కూల్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, సహాయ లేబర్ కమిషనర్ ఓంకార రావు లతో కలిసి పిసిఆర్ హైస్కూల్ నందు విద్యా హక్కుచట్టం 2009 కి సంబంధించి 8, 9 వ తరగతి చదివే విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన విద్య హక్కు చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే తారతమ్యం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా బాల బాలికలను సమానంగా ఉన్న ప్రదేశం మే పాఠశాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండి మనకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలతో పాటుగా విద్య హక్కు 2009 గురించి బాల బాలికలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. 6 సంవత్సరాల నుండి

14 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలబాలికలందరూ నిర్బంధ విద్యను అభ్యసించాలని రాజ్యాంగం విద్యా హక్కు చట్టం 2009 ద్వారా కల్పించిందన్నారు. ఈ రోజుల్లో ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, పిల్లలు దీని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందురు బడిలో ఉండాలని, ఎక్కడైనా బడి నుండి డ్రాప్ ఔట్ అయిన పిల్లలు ఉంటే వారి సమాచారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని పిల్లలందరూ దీన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని మీరు చదువుకున్న పాఠశాలకు మీ తల్లిదండ్రులకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మాట్లాడు తూ 18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టు కొంటె ఆ వ్యవస్థ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీ తోటి బాల బాలికలు ఎక్కడైనా పని చేస్తుంటే వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని జిల్లా కార్మిక శాఖ అధికారులకు తెలియజేయాలని, లేదా 1902 కు కాల్ చేసి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ముఖ్యం గా బాలబాలికలు చదువుకునే రోజుల్లోనే రాజ్యాంగం కల్పించిన చట్టా లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారికి జీవితం లో ఏదైరే సమస్యలను పరిష్కరించుకోగలరని విద్యార్థుల కు చూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు పూర్ణిమ, కోమల,స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి నిర్మల, శివ, కార్మిక శాఖ నుండి జిల్లా కార్మిక శాఖ అధికారి జగదీష్, పాఠశాల ఉపాధ్యాయలు ఉపాధ్యాయురాలు 8, 9వ తరగతి చదివే బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

- టు టౌన్ సిఐ మురళీకృష్ణ

మదనపల్లె క్రైమ్, జూన్ 20, మనం న్యూస్ : విద్యాభ్యాస దశలో విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు అధిరో హించ వచ్చని టూ టౌన్ సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లి పట్టణంలోని శ్రీ కృష్ణారెడ్డి సిద్దార్థ జూనియర్ కళాశాలలో అవేర్ నెస్ యాన్, యాంటీ డ్రగ్ అండ్ సైబర్ అవేర్ నెస్ అనే సెమినార్ లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. మన భారతదేశానికి నిజమైన సంపద యువతేనని మన శత్రు దేశాలు యువతని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో మాదకద్రవ్యాలను మన దేశంలోనికి ప్రవేశపెడుతున్నాయన్నారు. శత్రు దేశాల దుష్ట పన్నా గాలను తిప్పుకొట్టేందుకు యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కఠిన వైఖరి అవలంబిస్తున్నాయని ఎవరైనా మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కొనినా.. అమ్మినా వారిపై కఠిన చర్యలు తప్పవని.హెచ్చరించారు జీవితం చాలా విలువైనదని మాదకద్రవ్యాలు వినియోగం వల్ల మనిషి విచక్షణా రహితం గా ప్రవర్తించటం వల్ల వారి కుటుంబాలు చాలా వరకు నాశనం అవుతు న్నాయన్నారు. కావున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. మారుతున్న కాలాన్ని బట్టి కూడా సైబర్ నేరస్తులు ఇప్పటికీ పలు రకాల లింకులతో మోసం చేస్తున్నారని, నకిలీ మెసేజ్ ల పట్ల నకిలీ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసినా, ఓటీపీ గాని, వ్యక్తిగత వివరాలు చెప్పరాదని వివరించారు. సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలనీ అనుకోకుండా ఏదైనా సైబర్ క్రైమ్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ సుబ్బారెడ్డి, కళాశాల కరస్పాం డెంట్ కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణముఖి సహకార సంఘ సభ్యుల పిల్లలకు నగదు బహుమానం

- 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు.. సీఈవో సంగీతం విశ్వనాథం

చంద్రగిరి, జూన్ 20, మనం న్యూస్ : చంద్రగిరిలో స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం. స్వమాక్స్ ఆధ్వర్యంలో మహిళ సంఘ సభ్యుల పిల్లలు పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్వమాక్స్ సీఈవో సంగీతం విశ్వనాథం నగదు బహుమానం అందజేశారు. మంగళవారం ఎంపీపీ మావిలి రెడ్డి హేమేం ద్ర కుమార్ రెడ్డి మరియు ఎంఈఓ శ్రీ వరం లలిత కుమారి ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక అందజేసి, ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదివి, అత్యధిక మార్కులు సాధించారని విద్యార్థులకు కితాబిచ్చారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహాన్ని ఇంటర్మీడియట్, డిగ్రీ తరగతుల్లో అత్యున్నత మార్కు లు సాధించి, ఉన్నత స్థానాలు చేసుకోవాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డురాదని అత్యున్నత మార్కులతో ప్రతిభ సాధించిన విద్యార్థులను ఆదుకునేందుకు సమాజం, ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు ఎల్లవేళలా ముందుంటారని తెలిపారు. అనంతరం రూ3,000/లు మొద టి బహుమతి 10 మంది,రూ2,000/లు రెండవ బహుమతి 24 మంది, రూ1,000/లు మూడో బహుమతి నలుగురుకి, పదవ తరగతి పరీక్షలో 40 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మరియు ఎంఈఓ లలిత కుమారిని దుశ్శాలవతో స్వమాక్స్ సీఈవో సంగీతం విశ్వనాథం మరియు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రాధికారులు సుబ్రమణ్యం, రామ నాథరెడ్డి, కిషోర్, విజయ్, రామ్మూర్తి,స్వమాక్స్ సిబ్బంది, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమాన్ని వివరిస్తూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

- గడప గడపకు పాదయాత్ర. ఆ రెండు పంచాయతీల అభివృద్ధికి రూ.14.40 కోట్లు

పాకాల, జూన్ 20, మనం న్యూస్: గడచిన నాలుగేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు.. ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గడప గడపలో వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు వచ్చిన చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మహా పాదయాత్రకు మంచి స్పందన లభిస్తోంది.

నేండ్రగుంటలో పువ్వులపై నడిపించిన గ్రామస్తులు

ఆదెనపల్లి పంచాయతీ పరిధిలోని నేండ్రగుంట గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలతో కలసి పాదయాత్రగా వచ్చిన మోహిత్ రెడ్డిని పువ్వులపై నడిపించారు. బాణాసంచా పేల్చి మంగళ వాయి ద్యాలూ ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు గాదంకి పంచా యతీ పరిధిలోని మిట్ట గాదంకి, కొత్తూరు, కొత్తూరు హరిజనవాడలలో పర్యటించిన మోహిత్ రెడ్డి స్థానిక సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత సంక్షేమ జాబితాను ప్రతి ఇంటికీ అందజేశారు.

ఆదెనపల్లి, లింగనపల్లి పంచాయతీల అభివృద్ధికి రూ.14.40 కోట్లు

ఆదెనపల్లి, లింగనపల్లి గ్రామ పంచాయతీల్లో రూ.14.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మోహిత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి పల్లెలో

సీసీ రోడ్లు, సచివాలయం భవనం, నాడు – నేడు కింద పాఠశాలల ఆధునికీకరణ చేసినట్లు తెలిపారు. తుడా నిధులతో యోగా ధ్యాన మందిరం, ఆర్వో వాటర్ ప్లాంట్, స్మశాన వాటికలో సదుపాయాల కల్పన, సిమెంట్ బెంచీలు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టా మన్నారు. చివరగా ప్రజలు నుంచి వచ్చిన వినతులను అక్కడికక్కడే సంబంధిత అధికా రులకు బదలాయించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపించాలని మోహిత్ రెడ్డి సూచించారు.

కొత్తగా నియమితులైన ఎంఈఓకు సన్మానం

ములకలచెరువు, జూన్ 20, మనం న్యూస్ : ములకలచెరువు రెండవ 2 మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య మంగళవారం బాధ్యత స్వీకరించారు.మొదటి మండల విద్యాశాఖ అధికారి 1 ఎన్ వెంకటరమణలను ఎస్ టియు మండల శాఖ నాయకులు ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో జి.అమర్నాథ్ రెడ్డి ,జి.రాజారెడ్డి, ఏ నౌషాద్, ఎస్ ఉమా శంకర్ రెడ్డి, కేఆర్ మంజులమ్మ, ఉమ్మడి రమణ , కట్ట రమణప్ప , పి.భాస్కర్ రెడ్డి, రెడ్డి భాష , వేమనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర

రామసముద్రం, జూన్ 20, మనం న్యూస్: మండలంలోని కాప్పల్లె పంచాయతీ నల్లచిన్నెపల్లె గ్రామం లో అంగరంగ వైభవంగా గంగ జాతర నిర్వహించడం జరిగింది.మంగళవారం గ్రామ దేవతలకు మహిళలు ఉపవాసాలతో దీపాలు మోసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవతను గ్రామంలో ఊరేగించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు హాజరై మొక్కలు చెల్లించుకున్నారు. బంధువులతో నల్లచిన్నె పల్లెగ్రామం కిటకిటలాడింది, గ్రామంలో పచ్చని తోరణాలతో అలంక రణ చేసారు, గ్రామంలోఉన్న అమ్మవారి ఆలయం విద్యుత్ దీపాలంక రణతో ముస్తాబు చేసారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని పలు రకాల పుష్పలతో అమ్మవారికి అలంకరణ చేసి ఊరేగించారు. అమ్మ వారి దర్శనం కోసం బెంగళూరు, తమిళనాడు కేరళ నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాగూర్ బాషాకు మాతృ వియోగం పరామర్శించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

పాకాల, జూన్ 20,మనం న్యూస్: పాకాల మండలం దామల చెరువు మాజీ ఎంపీటీసీ నాగూర్ బాషా మాతృమూర్తి యస్. మాలిన్ బీ ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తిరుపతి ఎంపీపీ, చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి యస్ మాలిన్ బీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నాగూర్ బాషా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

దాడి కేసులో ఐదు మంది అరెస్టు

మదనపల్లి క్రైమ్, జూన్ 20, మనం న్యూస్ : విద్యార్థి దాడి కేసులో ఐదు మందిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ కేశప్ప తెలిపారు. మదనపల్లి శివార్లలో మూడు రోజుల క్రితం స్థానిక గౌతమి నగర్ కు చెందిన విద్యార్థి ఆది రామమూర్తిని బర్త్‌డే పార్టీ కోసం సిటిఎంకు తీసుకెళ్లి స్నేహితులే కసాయిలుగా వ్యవహరించి అమానుషంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ వ్యవహారం తాలూక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో డిఎస్పీ కేశప్ప ఆదేశాలతో రూరల్ పోలీసులు ఎట్టికేలకు స్పందించారు. సీఐ సత్యనారాయణ, ఎస్సైలు వెంకటేష్, సుధాకర్‌లు రామారావు కాలనీకి చెందిన ప్రవీణ్, చింటు, చందులతో పాటు సిపిఎంకు చెందిన నౌషాద్, నాని లను మంగళవారం అరెస్టు చేసి తిరుపతి జువైనల్ కోర్టుకు తరలించినట్లు తెలిపారు. నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుపతి, జూన్ 20, మనం న్యూస్ : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెకానిక్ మెహబూబ్ భాష కుటుంబా నికి తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే తన తోటి ద్విచక్ర వాహన మెకానిక్స్ 15వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం మీద 25 వేల రూపాయలను మృతుడు భార్య బిబి చాన్కు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో పనిచేస్తున్న ప్రతి మెకానిక్స్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్నామని తెలిపారు. ప్రమాదవ శాత్తు మెకానిక్‌కి ఏదైనా జరిగిన సంఘటనలో మృతి చెందితే అసోసి యేషన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెకానిక్స్ ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా మెకానిక్స్ కు మార్కెట్కు వస్తున్న కొత్త రకాల బైక్ పై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. అసోసియేషన్ బలోపేతానికి అసోసియేషన్ నేతలు సభ్యులు మెకానిక్స్ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. తన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మెకానిక్స్ అసోసియేషన్ ఆవుల ముని రెడ్డికి అసోసియేషన్ ట్రెజరర్ గౌస్ బాషా (బాబు) అసోసియేషన్ చంద్రగిరి ఇంచార్జ్ కుమార్ అసోసియేషన్ తిరుపతి కమిటీ ఇన్చార్జ్ సురేష్ పళని మార్కండేయులు హరి అసోసి యేషన్ నేతలు సభ్యులు మృతుడు మహబూబ్ బాషా స్నేహితులకు మృతుడు భార్య బిబి చాన్ కృతజ్ఞతలు తెలిపారు.

నాగూర్ బాషాకు మాతృ వియోగం పరామర్శించిన పులివర్తి వినీల్

పాకాల, జూన్ 20 ,మనం న్యూస్: పాకాల మండలం దామలచెరువు మాజీ ఎంపీటీసీ నాగూర్ బాషా మాతృమూర్తి యస్. మాలిన్ బీ ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షు డు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ యస్ మాలిన్ బీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నాగూర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రామసముద్రం 1 వీఆర్వో గా ప్రతీప్ బాధ్యతలు స్వీకరణ

రామసముద్రం, జూన్ 20, మనం న్యూస్: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యా లయం నందు మంగళవారం రామసముద్రం 1 వీఆర్వోగా ప్రతీప్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో పుంగ నూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో విఆర్ఓగా పనిచేస్తూ బదిలీపై రామసముద్రం పంచాయతీ కేంద్రంకి వచ్చారు.ఆయన మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

నత్త నడక సాగుతున్న ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

శ్రీకాళహస్తి, జూన్ 20, మనం న్యూస్ : శ్రీకాళహస్తి ఎరియా ఆసుపత్రి నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని పనులను వేగవంతం చేయాలనీజై భీమ్ ఆర్మీ వ్యవస్థపకులు పులి శ్రీకాంత్ డిమేండ్ చేశారు. మంగళవారం జై భీమ్ ఆర్మీ టీం సభ్యులు శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా నూతనంగా ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయలక్ష్మి ని కలిసి హాస్పిటల్‌లో వసతుల కల్పనపై చర్చించారు. ఆపరేషన్ థియేటర్ వినియోగంలో లేకపోవడంతో రోగులు పడే ఇబ్బందు లను, కష్టనష్టాలను సూపర్డెంట్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది .అందుకు సూపరెండెంట్ గారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో ఆపరేషన్ థియేటర్‌ను పేషెంట్లకు అందు బాటులోకి తీసుకు వస్తామని,మెరుగైన వైద్యం పేషెంట్లకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఏరియా హాస్పిటల్ లో ఉన్న సమస్యలు ఆర్వో వాటర్ ప్లాంట్, డయాలసిస్ సెంటర్ దగ్గర డంప్ అవుతున్న మురికి నీరు గురించి, పేషెంట్లు అటెండర్‌ల కోసం హాస్పిటల్ వెలుపల ప్రాంతంలో నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకు రావాలని శ్రీకాంత్ కోరడంతో అందుకు ఆమె సాధ్యమైనంత తొందరగా సమస్యల న్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు శ్రీకాంత్ గారు మాట్లాడుతూ మధ్యాహ్నం పూట అందించే భోజనాలు కూడా ప్రతిరోజు పరిశీలించాలని కోరారు. ఒకేసారి రెండు మూడు మృతదేహాలు వచ్చినప్పుడు వాటిని ఉంచడానికి ఫ్రీజర్ సదుపాయాలు కూడా మెరుగు పరచాలని కోరారు. ఈ సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ పట్టణ అధ్యక్షులు కన్నలి రమేష్, కుంపటి చలపతి, సాధు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు సక్రమంగా పని చేయండి

- విత్తన తనిఖీలు, శాంపిల్స్ తీయడంలో వ్యవసాయ శాఖ అధికారులపై కలెక్టర్ తీవ్ర అసంతప్తి

కర్నూలు సిటీ, జూన్ 20, (మనం న్యూస్) : ఖరీఫ్ అయిపోతోంది.. విత్తనం వేయడం కూడా మొదలయింది..విత్తన దుకాణాల తనిఖీలు, శాంపిల్స్ తీయడం మాత్రం పూర్తి కాలేదు.. వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు బాగాలేదు అని జిల్లా కలెక్టర్ డా. జి.సజన తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్ట పోకూడదని ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి కలెక్టర్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు, కానీ ఈ అంశంలో జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల పని తీరు ఏమి బాగోలేదన్నారు. కష్ణా, గోదావరి జిల్లాల్లోగా మన జిల్లాలో వ్యవసాయం ఎక్కువ లేక పోయినా కూడా ఎందుకు పని సరిగా చేయలేకపోతున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. విత్తన నాణ్యతకు సంబంధించి ప్రతి రోజూ పత్రికల్లో వ్యతిరేక కథనాలు వస్తున్నాయన్నారు. విత్తనాలు విక్రయించే షాపులన్నీ తనిఖీ చేయాలన్నాం. నిర్దేశించిన మేరకు శాంపిల్స్ తీయాలని చెప్పాం.. అయినా సగం కూడా చేయలేదు.. రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయిన తర్వాత నిద్ర లేచి లాభమేంటి అని కలెక్టర్ ఆవేదనతో ప్రశ్నించారు.. 6 ఏ కేసులు పెట్టక పోతే ప్రజల్లో కాన్ఫిడెన్స్ ఎలా వస్తుంది అని అధికారులను కలెక్టర్ నిలదీశారు. 732 ఔట్లెట్స్ ఉంటే అందులో కేవలం 349 మాత్రమే తనిఖీ చేశారని,. మిగతా వాటిని ఎందుకు తనిఖీలు చేయలేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఏప్రిల్ మాసంలో విత్తన దుకాణాల తనిఖీలు మొదలు పెట్టి జూన్ మాసంలో పూర్తి చేయాల్సిన తనిఖీలను 50 శాతం కూడా చేయకపోవడం ఏంటని, తనిఖీ చేయని షాపుల నుండి నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించి మోసపోతే బాధ్యత వహిస్తారా అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిప్పగిరి మండలంలో 10 విత్తన దుకాణాలు ఉంటే ఏ ఒక్కటి కూడా తనిఖీ చేయలేదని, ఆదోని మండలంలో 196 విత్తన దుకాణాలు ఉంటే కేవలం 25 మాత్రమే తనిఖీ చేయడం ఏంటని సంబంధిత అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన మండలాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు..ఇలా ఉంటే ఎంత మాత్రం సహించబోమని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ అంశాలపై ఏడీఏలనే నేరుగా తాను ప్రశ్నిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతు ఆత్మ హత్యలు లేని జిల్లాగా కర్నూలు ఉండాలని తాను భావిస్తున్నానని, అందుకోసం వ్యవసాయ శాఖ అధికారులు మొక్కుబడిగా కాకుండా చిత్త శుద్ధితో రైతులకు సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సాయిల్ శాంపిల్స్‌కు సంబంధించి 10252 కు గాను 3226 శాంపిల్స్ మాత్రమే తీశారని, ఇంకా 7026 శాంపిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. జూన్ 28 వ తేదీ లోపు పూర్తి కావలసి ఉండగా ఇంకా 70 శాతం పెండింగ్ ఉండటం ఏంటి అని అధికారులను ప్రశ్నించారు.. కోసిగి, కర్నూలు, పత్తికొండ, మద్దికెర మండలాల్లో చాలా తక్కువ శ్యాంపిల్స్ తీశారని సంబంధిత ఏడి లను ప్రశ్నించారు.. కష్ణగిరి లాంటి మండలాలు 254 శాంపుల్స్ తీసినప్పుడు, ఎందుకు మీరు తీయలేక పోయారని కలెక్టర్ ప్రశ్నించారు. జూలై 1 వ తేదీ నుండి ప్రారంభ మవుతున్న ఈక్రాప్ బుకింగ్ లో కూడా ఎటువంటి పొరపాట్లకు తావు ఉండకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.. కౌలు రైతులకు ఇవ్వనున్న క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డ్ (సిసిఆర్‌సి) కార్డులకు సంబంధించి లక్ష్యం వాస్తవానికి అనుగుణంగా లేదు. అయినా నిర్దేశించిన 10 వేల లక్ష్యం లో కూడా కేవలం 3,166 మాత్రమే సాధించారని, పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని సాధించే విధంగా భూమి యజమానులకు అవగాహన కల్పించి కౌలు రైతులకు క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డ్ (సిసిఆర్‌సి) లు ఈ నెల చివరి నాటికి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచడంలో భాగంగా ముఖ్యంగా రాగి పంటకి మార్కెట్ బాగుంది. జిల్లాలో కార్డు దారులకు కర్ణాటక నుంచి రాగులు తెప్పించి ఇవ్వాల్సి వస్తోంది. అలా కాకుండా కార్డు దారులకు పంపిణీ చేసే రాగులను మనమే పండించి ఇచ్చే విధం గా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి నిధులు కూడా ప్రభుత్వం వెంటనే అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులను ప్రోత్సహించి కనీసం 1500 ఎకరాలలో సాగు చేయి ంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికా రులను ఆదేశించారు. సమీక్షలో వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీఎంఐపీ పిడి ఉమాదేవి, పశుసంవర్ధక శాఖ అధికారి, డా.రామ చంద్రయ్య, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మత్స్య శాఖ అధికారి శ్యామల, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ షర్మిల, మార్కెఫెడ్ మేనేజర్ రాజు, ఏడిఏలు పాల్గొన్నారు.

విత్తన ఎరువుల పురుగు మందుల షాపుల తనిఖీలో ఏవో

జూపాడుబంగ్లా, జూన్ 20, (మనం న్యూస్) : మండల వ్యవసాయాధికారి బి. కష్ణారెడ్డి మండలంలోని పారుమంచాల, తూడిచర్ల గ్రామాలలోని విత్తన ఎరువుల పురుగు మందుల షాపులను సందర్శించి షాపు డీలర్ల యొక్క స్టాక్ రిజిస్టర్లు లైసెన్సులు ఇన్వాయిస్ పత్రాలను తనిఖీ చేయడం జరిగింది. అలాగే గ్రామాలలోని రైతులకు కొన్న విత్తనాలకు ఖచ్చితంగా రశీదు తీసుకోగలరని తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మిన యెడల వారి యొక్క వివరాలను గ్రామస్థాయి టీం అయినా విఏఏ/విహెచ్ ఎ, వీఆర్వో, మహిళా పోలీస్ వారికి, మండల స్థాయి టీం అయినా మండల వ్యవసాయాధికారి, తహసీల్దార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో విత్తన ఎరువుల షాపుల యజమానులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

- వ్యక్తి అరెస్టు - బైక్ స్వాధీనం

మంత్రాలయం, జూన్ 20, (మనం న్యూస్) : అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని మంత్రాలయం పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజ్ వెల్లడించిన వివరాల మేరకు, కోసిగి మండలం చిన్న బొంపల్లి గ్రామానికి చెందిన నరసింహులు, కర్ణాటక మద్యాన్ని ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా సూగురు క్రాస్ రోడ్ దగ్గర దాడి చేసి పట్టుకున్నామన్నారు. ఈ దాడులలో 8 బాక్సుల 768 ఒరిజినల్ ఛాయిస్ డిలాక్స్ టెట్రా ప్యాకెట్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాము. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనంద్ రెడ్డి, కానిస్టేబుల్ ఉన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

గడివేముల, జూన్ 20, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని కొత్త పెద్దమ్మ ఆలయం సమీపంలో కొన్నేళ్ల నుంచి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదకరం ఉంది. ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటంతో పాటు కంచె లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖాధికారుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. నంద్యాల-నందికొట్కూరు ప్రధాన రహదారి పక్కనే జన సంచారం అధికంగా ఉన్న చోటే ట్రాన్స్ ఫార్మర్ ఉందని, వేరే చోటుకు మార్చాలని పలువురు కోరుతున్నారు.

ఉపాధి హామీ పని దినాలను పెంచాలి

- ప్రాధాన్యతా భవనాల పనులలో వేగం పెరగాలి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు సిటీ, జూన్ 20, (మనం న్యూస్) : ఉపాధి హామీ పని దినాలను మరింతగా పెంచాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీ రాజ్ అధికారులతో పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల శాతాన్ని గణనీయంగా పెంచాలన్నారు. తక్కువ శాతం నమోదు చేసిన ఎమ్మిగనూరు, వెల్దుర్తి ఏపిడిలను కలెక్టర్ వివరణ కోరారు.. సాంకేతిక సమస్య వల్ల హాజరు నమోదు చెయ్యలేక పోతున్నామని వారు వివరించారు... ఆధార్ అనుసంధానం కు సంబంధించి పెండింగ్ ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మినీ గోకులం పనులకు సంబంధించి పెండింగ్ ఉన్న చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు. వాటర్ షేడ్స్ నిర్మాణాలకు సంబంధించి ఈ నెలలో నిర్దేశించిన మేరకు లక్ష్యాలను సాధించాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పనులకు సంబంధించి ఏమైనా నగదు రికవరీలు ఉంటే సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా విజిలెన్స్ అధికారి సిద్దలింగమూర్తిని కలెక్టర్ ఆదేశించారు. డ్వామాకు సంబంధించి 2021-22 ఆర్థిక సంవత్సరంలో పెండింగ్ పనులపై కలెక్టర్ ఆరా తీయగా 286 పనులను క్లోజ్ చేయడం జరిగిందని, అదే విధంగా అమత్ సరోవర్ ట్యాంకులకు సంబంధించి నిర్దేశించిన 75 ట్యాంకుల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేశామని డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి ప్రాధాన్యతా భవనాల పనులలో వేగం పెరగాలని కలెక్టర్ ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక వేసుకొని సరైన సమయంలో నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఎక్స్టెండిచర్, స్టేజ్ కన్వర్షన్ మీద మెరుగైన పురోగతి సాధించాలన్నారు.సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధమే ప్రాణం తీసింది : ఆత్మకూరు డిఎస్‌పి

- తనతో కాకుండా ఇంకొకరితో తిరుగుతుందనే కోపంతో రాములమ్మను గొంతు కోసి చంపిన వెంకటేశ్వర్లు
- చాకచక్యంగా కేసును ఛేదించిన అర్బన్ పోలీసులు
- అర్బన్ సిఐ, ఎస్ఐ, సిబ్బందిని అభినందించిన, డిఎస్పీ శ్రీనివాసరావు

నందికొట్కూరు, జూన్ 20, (మనం న్యూస్) : రాములమ్మ హత్య కు అక్రమ సంబంధమే కారణమని ఆత్మకూరు డిఎస్‌పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఆత్మకూరు డిఎస్‌పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న మారుతీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న గుర్రం రాములమ్మ (39) అనే మహిళ హత్యకు గురైన విషయం తెలిసిందేనని ఆమె హత్యకు కారకుడైన మాధవరం వెంకటేశ్వర్లును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గుర్రం రాములమ్మ అనే మహిళ 20 ఏళ్ళ క్రిందట పగిడ్యాల గ్రామానికి చెందిన బాలయ్యతో వివాహం అయ్యిందని అతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. భార్య భర్తల మధ్య వచ్చిన విభేదాల కారణంగా రాములమ్మ బాలయ్యతో 5 ఏళ్ళ నుండి విడిపోయి వేరుగా నందికొట్కూరు పట్టణంలోని మారుతీ నగర్ కాలనీలో ఆమె తల్లిదండ్రుల వద్ద ఉంటూ పట్టణంలోని ఒక బట్టల దుకాణంలో పని చేస్తుందన్నారు. వారికి దూరపు బంధువైన మాధవరం వెంకటేశ్వర్లుతో పరిచయం ఏర్పడి గత కొంత కాలంగా అతనితో వివా హేతర సంబంధం కొనసాగించిందన్నారు. అయితే వీరి మధ్య వచ్చిన విభేధాలతో రాములమ్మ వెంకటేశ్వర్లును ఇంటికి రావద్దని, నాతో వుండ వద్దని చెప్పడంతో వెంకటేశ్వర్లు ఆమెపై కోపం పెంచుకున్నారన్నారు. రాములమ్మ ఇంకొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానం పెంచుకొని ఎలాగైనా రాములమ్మని హతమార్చాలని పదిరోజుల నుండి పక్కా ప్లాన్ వేసుకున్నారన్నారు. ఈ నెల 17న రాములమ్మ తల్లిదండ్రులు ఊరికి వెళ్ళారని తెలుసుకొని ఇంట్లో ఎవరులేని సమ యంలో ఉదయం 10 గంటలకు ఇంటికి వెళ్ళి రాములమ్మ పూలు కుట్టు కుంటుండగా ఆమెతో బట్టల షాపులో పని మానేయాలని చెప్పాడని, వేరే ఇతరులతో నువ్వు మాట్లాడకూడదని తెలిపాడన్నారు. అయితే ఆమె నా ఇష్టం వచ్చిన వారితో మాట్లాడతాను నా మొగుడినే వదిలిపెట్టాను. నీవెవ్వరు నాకు చెప్పడానికి అని అనడంతో ఆమె తల వెంట్రుకలు పట్టుకొని కూరగాయలు కోసే పదునైన కత్తితో గొంతు కోసి హత మార్చ డాని తెలిపారు. రాములమ్మ అక్కడికక్కడే మతి చెందగా ఆమె తల్లి మల్ రెడ్డి లలితమ్మ పిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని, అయితే రాబడిన సమాచారం మేరకు మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద ముద్దాయి వెంకటేశ్వర్లును అర్బన్ సి ఐ విజయ భాస్కర్, ఎస్ ఐ వెంకట రమణ, సిబ్బందితో వెంకటేశ్వర్లును అరెస్ట్ చేశారని హత్యకు ఉపయోగించిన కత్తిని, 2 తులాల బంగారు గొలు సు, రక్తపు మరకలు అయిన దుస్తులు లుంగీ, పంచె, బనియన్ లను స్వాధీనం చేసుకున్నామన్నారు. సమన్వయంతో భార్య భర్తలు ఇద్దరు కలిసి మెలసి ఉండాలని, సఖ్యతగా సంసారం జీవితం కొనసాగించాలన్నారు. భార్య భర్తల సక్రమంగా ఉంటే ఇలాంటి అక్రమ సంబంధాలు కానీ, హత్యలు కానీ జరగవని తెలిపారు. ఇలాంటి అక్రమ సంబంధాల కేసులు, హత్యలు పునరావతం కాకుండా ఉండేందుకు ఇలాంటి వారికి శిక్ష పడేలా నంద్యాల జిల్లా ఎస్ పి రఘువీర్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అనంతరం ఆత్మకూరు డిఎస్‌పి శ్రీనివాసరావు కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన అర్బన్ సిఐ విజయ భాస్కర్, ఎస్ఐ ఎన్‌వి. రమణ, సిబ్బందిని అభినందించారు.

విద్యార్థినులను వేధిస్తున్న ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి

పత్తికొండ, జూన్ 20, (మనం న్యూస్) : పత్తికొండ నియోజకవర్గ రెవెన్యూ డివిజన్ పరిధి లో గల పత్తికొండ మండలం లోని సూరు గ్రామంలో గల జిల్లా పరిషద్ హైస్కూల్ లో ఇంగ్లిష్ టీచర్ గా పని చేస్తున్న కే.వి.రమణ విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా లైంగికంగా వేధిస్తున్నాడని, ఆ ఇంగ్లీష్ టీచర్ కే.వీ.రమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ సజనకి తెలుగు మహిళ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ముంతాజ్, ఈ.సుకన్య దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సంజీవ లక్ష్మి, సునీత ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగు మహిళ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ముంతాజ్, ఈ.సుకన్య దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సంజీవ లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

కల్లూరు, జూన్ 20, (మనం న్యూస్) : కల్లూరు మండలంలోని బళ్లారి చౌరస్తా యందు ఉన్నటువంటి వడ్డెర సంఘం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం జరిగాయి. ఈ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా వడ్డెర సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అంతేకాకుండా రాబోయే కాలంలో తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయాలని వారు కొనియాడారు అనంతరం కేక్ కట్ చే సి చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు.

గడప-గడపకు మన ప్రభుత్వంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

పత్తికొండ, జూన్ 20, (మనం న్యూస్) : పత్తికొండ నియోజకవర్గం రెవెన్యూ డివిజన్ పరిధి లోని మండల కేంద్రమైన తుగ్గలి మండలం రాంపల్లె గ్రామంలో రెండో రోజు గడప-గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడమే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఇంటింటికి వెళ్లి నవరత్నాల పథకాలపై ప్రజలకు తెలియజేశారు. సంక్షేమ పథకాలు అందాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 98 శాతం మందికి సంక్షేమ పథకాలు అందాయని, సాంకేతిక కారణాల వల్ల రెండు శాతం మందికి పథకాల అందలేదని జగన్మోహన్ రెడ్డి ఎన్నికల పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తుగ్గలి మండల అధికారులు, వైఎస్ఆర్ మండల నాయకులు, సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

నాటుసారా బట్టి స్థావరాలపై దాడులు

వెల్దుర్తి, జూన్ 20, (మనం న్యూస్) : వెల్దుర్తి మండల పరిధిలోని యల్ బండతాండ శివారులో నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐపి చంద్రశేఖర్ రెడ్డి తన సిబ్బందితో మంగళవారం నాటిసార బట్టి స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం చేసి సారా బట్టి ఎవరిదన్న కోణంలో విచారిస్తున్నట్లు తెలిపారు. దాడుల అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఇప్పటికే వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలో కోడుమూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారితో సంయుక్తంగా దాడులు నిర్వహించి నాటుసారా విక్రయదారులను ఎప్పటికప్పుడు అరెస్టు చేసిరిమాండ్ కి తరలిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో నాటసార తాగి ప్రజలు తీవ్ర ఆనరోగ్యానికి గురవుతున్నారని ఇకపై ఇలాంటి దాడులు కొనసాగిస్తూనే ఉంటామనిఅన్నారు. నాటసారా అమ్మేవ్యక్తులపై ప్రజలు సెల్ఫోన్ ద్వారా గాని నేరుగానే సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నాటు సారా నిర్మూలనకు ప్రజలు తమ వంతు సహకారం పోలీస్ శాఖకు అందించాలని కోరారు.

గ్రామ అభివృద్ధికి నిధులు సమకూర్చుకోండి

- సన్సద్ ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపిక చేసిన గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చండి
- నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, జూన్ 20, మనం న్యూస్ : సన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద జిల్లాలో ఎంపిక చేసిన ఐదు గ్రామ పంచాయతీల సమగ్ర అభివద్ధికి అవరోధంగా ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి ఇంచార్జి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో సన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకంపై జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ సన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎంపిక చేసిన నంద్యాల మండలంలోని చాబోలు, జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల, ఉయ్యాల వాడ మండలంలోని బోడెమ్మనూరు, గోవింద పల్లె, కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు గ్రామాల్లో సర్వ తో ముఖాభివద్ధికి అవరోధంగా ఉన్న సమస్యలను అన్వేషించి పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఇంచార్జ్ అధికారులను ఆదేశించారు. వారానికోసారి గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుని సంబంధిత సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవడంతోపాటు గ్రామాల అభివద్ధికి దోహదం చేయాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రంగాలలో అభివద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కషి చేయాలని ఆయన ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలు ఏమైనా గ్రామాల్లో ఉంటే సంబంధిత సమస్యలను తమ దష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని ఎంపీ సూచించారు.జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యులు దత్తత తీసుకున్న 5 గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడం, మెరుగైన ప్రాథమిక సౌకర్యాలు, అధిక ఉత్పాదకత, జీవనోపాధి అవకాశాలు, విస్తత సామాజిక సమీకరణ తదితర అన్ని రంగాలలో అభివద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కషి చేయాలన్నారు. చాబోలు గ్రామానికి డిఆర్డిఏ పీడీ శ్రీధర్ రెడ్డి, పారుమంచాల గ్రామానికి ఏపీ యంఐపి ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, బోడెమ్మనూరు గ్రామానికి పట్టు పరిశ్రమ శాఖ డిడి పరమేశ్వరి, గోవిందపల్లి గ్రామానికి పశుసంవర్ధక శాఖ జెడి, రేవనూరు గ్రామానికి జిల్లా వ్యవసాయాధికారి మొహన్ రావులను ఇంచార్జ్ అధికారులుగా నియమించామన్నారు. అభివద్ధికి సంబంధించి ఏ శాఖ అవసరమైతే ఆయా శాఖలతో సమన్వయం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిధుల కేటాయింపుకు ఎదురు చూడకుండా గ్రామాభివద్ధికి ఆయా గ్రామంలోనే నిధులు సమకూర్చుకునేందుకు స్థానికంగా వనరులను అన్వేషించాలని గ్రామ సర్పంచులను, పంచాయతీ సెక్రెటరీలను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీ లాడ్స్ కింద వివిధ అభివద్ధి పనులకు సహకరించిన నంద్యాల పార్లమెంటు సభ్యులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, సర్పంచ్ లు, వివిధ శాఖల కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ధర్నా

- అత్యాచారానికి సహకరించిన భార్య

గోనెగండ్ల, జూన్ 20, (మనం న్యూస్) : గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక(14)పై సోమవారం రాత్రి అత్యాచారం జరిగింది. గంజహళ్లి గ్రామానికి చెందిన తెలుగు బోడెమ్మ ఉరఫ్ బడెమ్మ, ఆమెభర్త తెలుగు బడేసాబ్ ఉరఫ్ కొప్పోడులు హైదరాబాద్‌లో పనులు చేసుకుని బ్రతికే వారు అయితే గత కొద్ది రోజులుగా గంజహళ్లి గ్రామంలోనే ఉంటున్నారు. సోమవారం రాత్రి 8 గం,,ల సమయం లోతెలుగు బోడెమ్మ ఉరఫ్ బడెమ్మ గంజహళ్లి గ్రామానికి చెందిన ఉప్పర అర్జున ఇంటి దగ్గరకు వెళ్ళి కాసేపు వారితో మాటలు కలిపింది. తరువాత నేను బహిర్భూమికి వెళ్లాలి నాకు తోడుగా మీ కూతురు(14) ను పంపండి అని అడిగి ఊరి బయట పొలాలలోని చెట్ల వెనుకకు తీసుకుని వెళ్ళింది. అప్పటికే అక్కడ పథకం ప్రకారం దాక్కొని ఉన్న తెలుగు బోడెమ్మ ఉరఫ్ బడెమ్మ భర్త తెలుగు బడేసాబ్ ఉరఫ్ కొప్పోడు అక్కడ రాగానే మైనర్ బాలికను భర్తకి అప్పగించి అక్కడనుంచి జారుకుంది. తెలుగు బడేసాబ్ ఉరఫ్ కొప్పోడు మైనర్ బాలికపై తన కోరిక తీర్చమని చెప్పకూడని చోట తాకుతూ అరవకుండా బాలిక నోటిని చేతితో ముచ్చి అత్యాచారం చేశాడు. బాలిక కేకలు వేయగా చుట్టుపక్కల ఉన్న వారు టార్చి లైట్లు వేసుకుని రాగ కొప్పోడు ఉరఫ్ బడేసాబ్ అక్కడి నుండి పారిపోయాడు. అక్కడికి వచ్చిన ఇరుగుపొరుగు వారు కరివేముల రహమత్, కరివేముల మహబూబ్, ఈడిగ నరసన్నలు వచ్చి ఏమి జరిగింది, ఎందుకు కేకలు వేశావు,ఎందుకు ఏడుస్తున్నావు అని అడిగితే మైనర్ బాలిక(14) జరిగింది చెప్పి బోరున ఏడ్చింది. వారు ఆచుట్టు ప్రక్కల వెతుకగా ఎవ్వరు కనిపించక పోయే సరికి బాలికను వాళ్ళ ఇంటి దగ్గర వదిలి జరిగిన విషయాన్ని ఆ బాలిక తల్లిదండ్రులకు చెప్పారు. మంగళవారం ఉదయం 10:30 ని,, లకు బాలిక తల్లిదండ్రులు మండల కేంద్రమైన గోనెగండ్ల లోని కర్నూలు, ఎమ్మిగనూరు రోడ్డుపై పోలీస్టేషన్ రోడ్డులో గంజహళ్లి గ్రామస్తులతో కలసి అత్యాచార నిందితుడిని,ఒక ఆడదై మరొక ఆడపిల్లను పాడు చెయ్యడానికి సహకరించిన అతని భార్యను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ధర్నా నిర్వహించారు.ఈ విషయం తెలుసుకున్న ఎస్.ఐ తిమ్మారెడ్డి పోలీస్ సిబ్బందితో వచ్చి నిందితులను అరెస్టు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని నిందితులకు తప్పకుండా శిక్ష పడేలా చేస్తామని చెప్పడం తో వారు శాంతించి ధర్నాను విరమించారు.

ఫిర్యాదుల సమస్యలను జవాబుదారీతనంతో పరిష్కరించాలి

నంద్యాల ప్రతినిధి, జూన్ 20, మనం న్యూస్ : నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూమ్ మీటింగ్ ద్వారా నంద్యాల జిల్లాకు సంబందించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు ముందుగా ''పోలీసు స్పందన,''జగనన్నకు చెబుదం''కు సంబంధి ంచిన ఫిర్యాదుల పట్ల నిర్లక్షం వహించరాదని, ఫిర్యాదులపై చట్ట పరిదిలో సమగ్ర విచారణ జరపాలని, స్పందన ఫిర్యాదుల సమస్యలను జవాబుదారీ తనంతో పరిష్కరించాలని,అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో, నిర్ణీత గడువు లోపల సమస్యలను పరిస్కరిచేందుకు కషి చెయ్యాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సిఆర్ పిసి తదితర కేసులను సమీక్ష చేశారు. ఈ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు.నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్ని ఆదారాలు సేకరించి చార్జిషీట్ ఫాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమో దయ్యే కేసుల వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు.

సమస్యలు తీరాలంటే టిడిపి రావాల్సిందే : టిజి భరత్

కర్నూలు సిటీ, జూన్ 20, (మనం న్యూస్) : ప్రజల సమస్యలు తీరాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 14వ వార్డు పరిధిలోని బుధవారపేటలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో వార్డు పర్యటన చేపట్టి ప్రజలను కలిశారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏం మేలు చేస్తుందో ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. టిడిపి మొదటి విడత మేనిఫెస్టోను మహిళలు, యువతకు తెలియజేసారు. దీంతోపాటు టిజీవి సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య పరీక్షల కరపత్రాలను ప్రజలకు అందించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వస్తే మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. కర్నూల్లోని చాలా వార్డులోని ప్రజలు సమస్యలతో బాధపడుతున్నా రన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందే అన్నారు. యువత ఆలోచించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. కరోనా తర్వాత వచ్చిన అనారోగ్య సమస్యలతో ఎంతోమంది గుండెజబ్బులతో మరణించారని.. అలాంటి పరిస్థితి రాకూడదన్న ఉద్దేశంతోనే టీజీవి సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలను కర్నూల్ ప్రజల కోసం అందిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా ముందస్తుగా ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు వివరించారు. టిజి భరత్ చేపట్టిన వార్డు పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏ ఇంటికి వెళ్లినా ప్రజలందరూ ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికి హారతులు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జకియా అక్ సారి, టిడిపి నేతలు అబ్బాస్, ముంతాజ్, రామాంజనేయులు, రాజు, కరీముల్లా, యాసిన్ పీరా, షబ్బీర్, షేకు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాభివృద్ధికి కృషి

గడివేముల, జూన్ 20, (మనం న్యూస్) : గడివేముల మండల విద్యాభివద్ధికి తన శక్తి మేరకు కషి చేస్తానని నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఎన్. విమలా వసుంధరా దేవి తెలిపారు. మంగళవారం స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో ఏపీటీఎఫ్ మండల, జిల్లా నాయకులు నూతన ఎంఈఓ ను కలిసి శాలువా, పుష్పగుచ్చం ద్వారా అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి వివిధ పాఠశాలల్లో, వివిధ హోల్లో పని చేస్తూ ప్రస్తుతం గడిగరేవుల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ గడివేముల మండల నూతన ఎంఈఓగా వచ్చానని తెలిపారు. నాడు- నేడు పనుల వేగవంతానికి కషి చేస్తానని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ విద్యాభివద్ధికి తోడ్పడాలని సూచించారు. ఏ పిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలానికి ఎంఈఓ 2 పోస్టు మంజూరు చేసి భర్తీ చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సర్వీసు కు సంబంధించిన విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన విద్యాధికారులను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.మహబూబ్ బాషా, నాగన్న, జిల్లా కార్యదర్శి ఆవుల మునిస్వామి , గడివేముల మండలం ప్రధాన కార్యదర్శి మానపాటి రవి, జిల్లా కౌన్సిలర్లు ఎస్. శ్రీనివాసులు, నాగయ్య, ఎం.శ్రీనివాసులు, వంశీకష్ణ పాల్గొన్నారు.

మండల విద్యాధికారిని సత్కరించిన యుటిఎఫ్ నాయకులు

ప్యాపిలి, జూన్ 20, (మనం న్యూస్) : ప్యాపిలి మండల విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసినట్లు యుటిఎఫ్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న వివిధ రకాల సమస్యలు తెలియచేసినట్లు తెలిపారు. మన బడి నాడు నేడు మొదటి దశ పనులు నిర్వర్తించిన ప్రధానోపాధ్యాయులకు వారి సేవా పుస్తకంలో 15 రోజుల ప్రత్యేక సెలవులను వెంటనే నమోదు చేయాలని కోరారు, మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బట్టి ఉపాధ్యాయులు లేరని కావున పని సర్దుబాటు కింద ఉపాధ్యాయులను కేటాయించే సందర్భంలో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి ఆధారంగా చేసుకుని సర్దుబాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్వర్, జిల్లా కౌన్సిలర్లు అంజనప్ప, రమేష్ నాయుడు,సర్వజ్ఞ మూర్తి, ఆంజనేయ ప్రసాద్, మండల ఆర్థిక కార్యదర్శి రాజేంద్ర, షేక్షావలి, నరసింహయ్య, నాగమణి, లక్ష్మి, ఆస్మా,లక్ష్మి దేవి, మహబూబ్ బాషా, కీర్తి చందర్, శాంతి కుమార్, హరి ప్రసాద్, రమేష్ బాబు పాల్గొన్నారు.

పవర్ ప్రాజెక్టు వద్ద ఓపెన్ బ్లాస్టింగ్ ఆపాలి

ఓర్వకల్లు, జూన్ 20, (మనం న్యూస్) : మండల పరిధిలోని గుమ్మితం తండా సమీపంలో గ్రీన్ కో సంస్థ వారు నిర్మిస్తున్న పవర్ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న ఓపెన్ బ్లాస్టింగ్ పనులను వెంటనే ఆపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తులు పవర్ ప్రాజెక్టు వద్ద నిరసన చేపట్టి పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లికార్జున సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థులతో మాట్లాడారు. గ్రీన్ కో అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు శ్రీధర్ మాట్లాడుతూ గుమ్మితం తండా గ్రామానికి అతి సమీపంలో ఓపెన్ బ్లాస్టింగ్ చేయడం వల్ల గ్రామ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఉదయం ఇంటి ముందు చెత్త ఊడుస్తున్న స్వామి నాయక్ కూతురు ఓపెన్ బ్లాస్టింగ్ ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుందన్నారు. ఇదివరకే ఇలాంటి ఘటనలు మూడుసార్లు చోటుచేసుకోవడంతో గ్రామస్తులు ఆగ్రహించి పవర్ ప్రాజెక్టు పనులను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా గ్రీన్ కో అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కంట్రోల్ బ్లాస్టింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో గ్రామ ప్రజలు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రీన్ కో కంపెనీని ముట్టడిస్తామని హెచ్చరించారు. గుమ్మితం తండా గ్రామ ప్రజలతోపాటు పవర్ ప్రాజెక్టులో పని చేస్తున్న ప్రతి కార్మికునికి సిఐటియు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

నంద్యాల ప్రతినిధి, జూన్ 20. మనం న్యూస్ : రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉండే నిరాశ్రయులకు అన్నదానం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్టిక్ కోఆర్డినేటర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నంద్యాల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న 100 మంది నిరాశ్రయులకు ఆహారం పంపిణీ చేయడం జరిగిందనిరెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని తమ వంతు సేవలు అందించారు.

క్రీడలను ప్రోత్సహిస్తాం

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 20, (మనం న్యూస్) : కర్నూల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు టిజీవి సంస్థలు ఎప్పుడు ముందుంటాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. కర్నూల్ నగరంలో జూన్ 17,18న నిర్వహించిన ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ నైట్ క్రికెట్ పోటీల విజేతలకు ఆయన మౌర్య ఇన్‌లో బహుమతులు ప్రధానం చేశారు. సుంకేసుల రోడ్డులోని అరీనా 24 మైదానంల్ ఈ పోటీలు నిర్వహించారు. కార్పొరేటర్ పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు టీజీ భరత్ టిజివి సంస్థల తరపున బహుమతులు అందజేశారు. మొదటి విజేతగా నిలిచిన బంగారుపేటకు చెందిన జోసెఫ్ 11 టీంకు 25 వేల రూపాయల చెక్కును, రన్నర్ గా నిలిచిన కలీల్ వాడకు చెందిన మాజిద్ 11 టీంకు 15వేల రూపాయల చెక్కును టిజి. భరత్ అందించారు. వీటితోపాటు ట్రోఫీలు అందజేశారు. నైట్ క్రికెట్ టోర్నమెంట్లో 36 జట్లు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు టీజీ భరత్. క్రీడలను ప్రోత్సహించేందుకు తాము ఎప్పుడు ముందుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జుబేర్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

వెల్దుర్తి, జూన్ 20, (మనం న్యూస్) : వెల్దుర్తి మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో మంగళవారం విద్యుత్ ఘాతంతో యువకుడు మరణించిన సంఘటన చోటు చేసు కుంది. బంధువులు తెలిపిన వివరాల్లోకి వెళితే లక్ష్మీనగరం గ్రామా నికి చెందిన (లేట్) వడ్డే శివశంకర్ కుమారుడు వడ్డే జగదీష్ (22) తన స్వగహంలో విద్యుత్పలుపు వెలగక పోవడం తో కొత్త బల్బు మారుస్తుండగా కరెంట్ షాక్ కొట్టి స్పహ కోల్పోయినట్టు తెలిపారు. వెంటనే సమీప బంధువులు వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో తీసుకొస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఏపీ ఎమ్మార్పీఎస్ నూతనయువసేన ఏకగ్రీవ ఎన్నిక

వెల్దుర్తి, జూన్ 20, (మనం న్యూస్) : రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్ మాదిగ నాయకత్వంలో వెల్దుర్తి మండలం పరిధిలోని గోవర్ధన్గిరి గ్రామంలో నూతన ఏపీ ఎంఆర్పిఎస్ యువసేన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లకష్ణ, జిల్లా యువ నాయకులు సురేష్, యువ నాయకులు మధు, గోవర్ధన గిరి గ్రామ అధ్యక్షులుఅయ్యన్న, సీనియర్ నాయకులు పెద్ద రంగడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

టీమిండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్..?

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ద్వైపాక్షిక సిరీస్‌లో లీడర్‌గా సఫలమైనప్పటికీ.. మెజర్ టోర్నీల్లో మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. అతడు జట్టు పగ్గాలు చేపట్టిన తర్వాత ఆసియా కప్, టీ20 వరల్ కప్ (2022), డబ్ల్యూటీసీ ఫైనల్లో దారుణ పరాజయాలు మూటగట్టుకుంది.

దీంతో ప్రస్తుతం రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ఎత్తున చర్చనడుస్తోంది. అతడి స్థానంలో మరో ఆటగాడికి జట్టు పగ్గాలు అప్పజెప్పాలని చాలా మంది డిమాండ్ చేస్తున్నారు. అయితే రోహిత్ కెప్టెన్సీకి ఇప్పట్లో వచ్చిన డోకా ఏమీ లేదు. కానీ ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్ తర్వాత భారత జట్టుకు కొత్త నాయకుడు వచ్చే ఛాన్స్ ఉంది. అయితే పరిమిత ఓవర్ల క్రికెట్లో రోహిత్ తర్వాత స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యాకు భారత జట్టు పగ్గాలు అప్పజెప్పే ఛాన్స్ ఉంది. ఎందుకంటే ఇప్పటికే రోహిత్ గైర్హాజరీలో భారత జట్టును పాండ్యానే నడిపిస్తున్నాడు. కానీ టెస్టుల్లో మాత్రం రోహిత్ వారుసుడు ఎవరన్నది ప్రస్తుతం అందరి మెదడులను తొలుస్తున్న ప్రశ్న. ఈ రోహిత్ తర్వాత భారత టెస్టు కెప్టెన్సీ రేసులో అజింక్య రహానే, శ్రేయస్ అయ్యర్, శుబ్మన్ గిల్ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే చాలా మంది గతంలో కెప్టెన్సీ అనుభవం ఉన్న అజింక్య రహానేకు భారత టెస్టు కెప్టెన్సీ అప్పజెప్పాలని సూచిస్తున్నారు. అయితే రహానే వయస్సు దృష్ట్యా బీసీసీఐ అతడిని పరిగణలోకి తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ స్థానంలో టీమిండియా యువ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ ను కెప్టెన్ చేయాలని బీసీసీఐ పెద్దలు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయ్యర్కు కెప్టెన్సీ పరంగా అనుభవం కూడా ఉంది. ఐపీఎల్లో ఢిల్లీ క్యాపిటల్స్ కోల్‌కతా నైట్రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా అయ్యర్ వ్యవహరించాడు. ప్రస్తుతం గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉన్న అయ్యర్.. నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరవాసం పొందుతున్నాడు. అతడు తిరిగి వెస్టిండీస్తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది.

పాక్‌ను మట్టి కరిపించిన బంగ్లాదేశ్

ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ 2023లో భాగంగా పాకిస్తాన్-ఏ, బంగ్లాదేశ్-ఏ జట్ల మధ్య ఇవాళ (జూన్ 20) జరిగిన సెమీఫైనల్-2 మ్యాచ్లో బంగ్లాదేశ్ టీమ్ 6 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్లో బంగ్లాదేశ్ 16 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన దశ నుంచి తేరుకుని అద్భుత విజయం నమోదు చేసింది. వర్షం కారణంగా 20 ఓవర్ల మ్యాచ్ను 9 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా మహిళలు.. 9 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 59 పరుగులు చేయగా.. ఛేదనలో పాక్ ఈ మాత్రం స్కోర్ కూడా చేయలేక 4 వికెట్ల నష్టానికి 53 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. 21 పరుగులు చేసిన బంగ్లా బ్యాటర్ నహీద అక్తర్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ ఫైనల్కు చేరుకుంది. ఆ మ్యాచ్లో భారత్ బౌలర్లు హాంగ్కాంగ్ను 14 ఓవర్లలో కేవలం 34 పరుగులకే ఆలౌట్ చేశారు. శ్రేయాంక్ పాటిల్ అత్యుత్తమ గణాంకాలు (3-1-2-5) నమోదు చేసింది. ఛేదనలో భారత్.. కెప్టెన్ శ్వేత సెహ్రావత్ వికెట్ మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. గొంగడి త్రిష, ఛెత్రి భారత్ను విజయ తీరాలకు చేర్చారు. కాగా, నేడు జరుగబోయే ఫైనల్లో భారత్- బంగ్లాదేశ్ జట్లు అమీతుమీ తేల్చుకుంటాయి.

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కొత్త బాస్..?

త్వరలో జరుగనున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ ఎన్నికల బరి నుంచి తాత్కాలిక బాస్ నజమ్ సేథి వైదొలగడంతో కొత్త అభ్యర్థిగా మాజీ పీసీబీ అధ్యక్షుడు జకా అష్రాఫ్ పేరును ప్రకటించారు పాక్ ఫెడర ల్ మంత్రి ఎహసాన్ మజారి. ఛైర్మన్గా నజమ్ సేథి పదవీకాలం రేపటితో (జూన్ 21) ముగియనుండటంతో అష్రాఫ్ను బరిలోకి దించింది పాక్ ప్రభుత్వం. అష్రాఫ్ 2011-13 మధ్యకాలంలో పీసీబీ ఛైర్మన్గా పని చేశారు. పాకిస్తాన్లో నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఆసియా కప్, భారత్లో జరుగనున్న వన్డే వరల్డ్కప్ లొల్లి నేపథ్యంలో నజమ్ సేథి అధ్యక్ష పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు అతను ట్విటర్ వేదికగా వర్తమానం పంపాడు. కాగా, గతేడాది డిసెంబర్లో పాక్ ప్రధాని షాబాజ్.. షరీఫ్ రమీజ్ రజాను పీసీబీ ఛైర్మన్ పదవి నుంచి తప్పించి, తాత్కాలిక ఛైర్మన్ నజమ్ సేథిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరు నెలల కాలంలో నజమ్ సేథీ పీసీబీలోని 14 మందితో కూడిన కమిటీని సమర్థంగా నడిపించాడు. కొన్ని కీలక నిర్ణయాలతో తన మార్కును చూపించాడు. మికీ ఆర్థర్ను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్గా, గ్రాంట్ బ్రాడ్బర్న్ హెడ్కోచ్గా, సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ మోర్నీ మోర్కెల్ను బౌలింగ్ కోచ్గా ఎంపిక చేయడంలో కీలకపాత్ర పోషించాడు.

మనం సినిమా

manamcinema

రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్ గా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తాజాగా తెరకెక్కు తున్న మూవీ యానిమల్. అర్జున్ రెడ్డి సక్సెస్ తరువాత తరువాత హిందీ లో అదే మూవీని కబీర్ సింగ్ టైటిల్ తో రీమేక్ చేసి మరొక సక్సెస్ సొంతం చేసుకు న్నారు సందీప్ రెడ్డి. దానితో అందరిలో యానిమల్ మూవీ పై భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రస్తుతం ఈ మూవీ వేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇటీవల రిలీజ్ అయిన యానిమల్ ప్రీ టీజర్ కి అందరి నుండి మంచి రెస్పాన్స్ లభించింది. విషయం ఏమిటంటే, నేటితో మూవీలో తన పార్ట్ షూట్ని కంప్లీట్ చేసారు రష్మిక మందన్న. ఈ సంద ర్భంగా యామల్ యూనిట్ ని ఉద్దేశించి ఆమె ఒక ఇంట్రె స్టింగ్ పోస్ట్ని తన సోషల్ మీడియా అకౌంట్స్లో పెట్టారు.

'గుంటూరు కారం'లో యంగ్ బ్యూటీ ?

సూపర్ స్టార్ మహేష్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ తీస్తున్న లేటెస్ట్ ఫామిలీ యాక్షన్ మాస్ ఎంటర్టైనర్ మూవీ గుంటూరు కారం. ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తుండగా ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. అతి త్వరలో నెక్స్ట్ షెడ్యూల్ జరుపుకోనున్న ఈ మూవీలో పూజా హెగ్డే, శ్రీ లీల హీరోయిన్స్‌గా నటిస్తున్నారు అనేది తెల్సిందే. అయితే లేటెస్ట్ టాలీవుడ్ బజ్ ప్రకారం ఈ మూవీ నుండి డేట్స్ క్లాష్ కారణంగా నటి పూజా హెగ్డే తప్పుకోనున్నారట. అలానే ఆమె స్థానంలో ఇటీవల విరూపాక్ష మూవీతో మంచి సక్సెస్‌ని సొంతం చేసుకున్న యంగ్ బ్యూటీ సంయుక్తా మీనన్‌ని తీసుకోవాలని యూనిట్ ఆలోచన చేస్తోందట. అయితే దీనిపై మేకర్స్ నుండి మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి రానున్న 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేయనున్నారు.

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఉపాసన

టాలీవుడ్ స్టార్ నటుడు, మెగాస్టార్ చిరంజీవి తాత అయ్యాడు. ఈ మేరకు చిరు కుటుంబం మంగళవారం తెల్లవారుజామునే ఓ తీపికబురు అందుకుంది. చిరంజీవికి మనవరాలు పుట్టింది. యంగ్ హీరో రామ్ చరణ్, ఉపాసన దంపతులకు పండంటి ఆడబిడ్డ జన్మించింది. మంగళవారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్ లోని అపోలో ఆస్పత్రిలో ఉపాసన ఆడబిడ్డను ప్రసవించింది. తల్లీ, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు అపోలో ఆస్పత్రి ఒక బులెటిన్ విడుదల చేసింది. మెగాస్టార్ ఇంట్లో మెగా ప్రిన్సెస్ అడుగుపెట్టనుండటంతో ఆ కుటుంబం సంబరాల్లో మునిగిపోయింది. రామ్ చరణ్, ఉపాసనలకు 2012 లో వివాహం జరిగింది. ఈ దంపతులకు బిడ్డ పుట్టబోతున్నట్లు రెండు కుటుంబాలు గత ఏడాది డిసెంబర్ 12న వెల్లడించాయి. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం ఉపాసన సీమంతం వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. డెలివరీ కోసం సోమవారం సాయంత్రం ఆమె ఆస్పత్రిలో చేరారు.

మరో 100 రోజుల్లో సలార్ ..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా ఆదిపురుష్ తో అయితే మరో భారీ ఓపెనింగ్స్ అందుకోగా ఇక ప్రభాస్ నెక్స్ట్ సినిమాలపై వాటి ఓపెనింగ్స్ పై కూడా భారీ హైప్ సెట్ కాగా ఇక ఆదిపురుష్ తర్వాత రాబోయే మరో బిగ్గెస్ట్ చిత్రం సలార్ ముందు వరుసలో ఉంది. ఇక ఈ చిత్రాన్ని సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సినిమా ఇది కాగా ఈ సినిమాపై అయితే భారీ హైప్ ఉంది. ఇక ఈ సినిమా థియేటర్స్ లో పడడానికి అయితే నేటితో సరిగ్గా 100 రోజులు మాత్రమే ఉంది. దీనితో ఈ ట్రెండ్ ని ఫ్యాన్స్ స్టార్ట్ చేయగా ఓ పక్క ఆదిపురుష్ మ్యానియాతో సలార్ మ్యానియా కూడా షురూ చేసారు. ఇక మరో 100 రోజులు తర్వాత రానున్న ఈ బిగ్గెస్ట్ మాస్ ప్రాజెక్ట్ ఎలాంటి సంచలనాలు సెట్ చేస్తుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో అయితే శృతి హాసన్ హీరోయిన్‌గా నటించగా జగపతిబాబు, పృథ్వీ రాజ్ సుకుమారన్‌లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.